# నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 07-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:315 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## తగ్గిన ద్రవ్యోల్బణం

భారత్‌లో ద్రవ్యోల్బణం గత ఆరేళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి దిగివచ్చింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇది 2 శాతం స్థాయికి చేరుకుంటుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేస్తోంది. ఇది ఇటీవలి సంవత్సరాల సగటు 6 శాతం కంటే చాలా తక్కువ. అమెరికాలోనూ 2021లో 7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, టారిఫ్‌లు పెంచినప్పటికీ ఈ ఏడాది 3 శాతానికి తగ్గింది.

## కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి మేలు

### కాంగ్రెస్ హయాంలోనే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

- రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ
- కాంగ్రెస్ వచ్చాక యువతకు 61 వేల ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి
- కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పదేళ్లపాటు పట్టించుకోలేదు
- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్6,(నిజం చెప్తుతాం)
రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒకే విడతలో రూ.2 లక్షల చొప్పున రూ.21 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కలవలేదని, ప్రగతి భవన్, ఫామ్ హౌజ్ లోకి మంత్రులు సహా ఎవరిని రానివ్వలేదని సీఎం ఎద్దేవా చేశారు. ఇప్పుడు పామ్ హౌజ్ లో సర్పంచ్ లు, వార్డు నంబర్లను కూడా కేసీఆర్ కాలుస్తున్నారని, కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోందని బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ లో ప్రమాదం జరిగితే బీఆర్ఎస్ నేతలు సంబరపడ్డారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



### 2-1 తేడాతో వన్డే
## సిరీస్ కైవసం

### వైజాగ్ వన్డేలో టీమిండియా ఘన విజయం

- మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్
- అజేయ సెంచరీతో చెలరేగిన యశస్వి జైస్వాల్
- చెరో నాలుగు వికెట్లతో సత్తా చాటిన కుల్దీప్, ప్రసిద్ధ్ కృష్ణ

డిసెంబర్6,(నిజం చెప్తుతాం)
దక్షిణాఫ్రికాతో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో టీమిండియా జయభేరి మోగించింది. విశాఖపట్నం ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో సఫారీ జట్టును చిత్తు చేసి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి వన్డేలో భారత్ నెగ్గగా, రెండో వన్డేలో దక్షిణాఫ్రికా గెలిచింది. దీంతో ఇరు జట్లకు కీలకంగా మారిన ఆఖరి మ్యాచ్‌లో భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. 271 పరుగుల లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ అద్భుతమైన శుభారంభాన్ని అందించారు. రోహిత్ శర్మ (75) దూకుడుగా ఆడగా, యశస్వి జైస్వాల్ (116 నాటౌట్) అజేయ సెంచరీతో కదం తొక్కాడు.



## ఇండిగో ఎఫెక్ట్..

- టికెట్ ధరల పెంపుపై కేంద్రం ఆగ్రహం
- విమాన టికెట్ ధరలను క్రమబద్ధీకరించిన కేంద్రం
- ఎయిర్ లైన్స్ సంస్థలకు కీలక ఆదేశాలు
- నిర్ణయించిన టికెట్ ధరలను అమలు చేయాలని సూచన

న్యూఢీల్లీ,డిసెంబర్6,(నిజం చెప్తుతాం)
ఇండిగో విమానాల రద్దుతో ఏర్పడిన సంక్షోభాన్ని ఇతర విమానయాన సంస్థలు అవకాశంగా మలుచుకున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచాయి. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. విమానయాన సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేసింది.



### తమిళనాడులో ఘోర రోడ్డు
## ప్రమాదం

- తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రోడ్డు ప్రమాదం
- ఐదుగురు ఏపీ భక్తుల మృతి
- అయ్యప్ప భక్తుల కారును ఢీకొట్టిన మరో కారు

డిసెంబర్6,(నిజం చెప్తుతాం)
తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు.

### రూపాయి పతనం పూర్తిగా
## ప్రతికూలం కాదు

- ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనన్న నిర్మలా సీతారామన్
- డాలర్ తో పోలిస్తే రికార్డు స్థాయిలో పడిపోయిన రూపాయి విలువ
- సమీప భవిష్యత్తులో రూ.91 మార్క్ తాకనుందని అంచనా



న్యూఢీల్లీ,డిసెంబర్6, (నిజం చెప్తుతాం)
అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90 కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ.91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ఈ విషయంపై స్పందించారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ.. రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు.



### డీకే శివకుమార్‌కు
## నోటీసులు

న్యూఢీల్లీ,డిసెంబర్6,(నిజం చెప్తుతాం)
నేషనల్ హెరాల్డ్ కేసు దర్యాప్తులో భాగంగా ఆర్థిక, లావాదేవీల వివరాలను కోరుతూ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ఢిల్లీ పోలీసులు నోటీసు జారీ చేశారు. ఈ ఏడాది అక్టోబర్ 3న కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై నమోదైన నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించి శివకుమార్ వద్ద కీలకమైన సమాచారం ఉందని ఆర్థిక నేరాల విభాగం జారీ చేసిన నోటీసులో పేర్కొంది. నవంబర్ 29 నాటి నోటీసులో ఈవోడబ్ల్యూ శివకుమార్‌ను డిసెంబర్ 19 లోపు తమ ముందు హాజరు కావాలని లేదా అభ్యర్థించిన సమాచారాన్ని అందించాలని కోరింది.

### కార్పోరేట్ వర్సిటీలకు దీటుగా
## ఉస్మానియా

- అంతర్జాతీయ ప్రమాణాలతో ఓయూ రూపురేఖల మార్పునకు ప్రణాళిక
- అభివృద్ధి పనులపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- డిజైన్లపై విద్యార్థులు, ప్రొఫెసర్ల అభిప్రాయాలకు ప్రాధాన్యత
- ఈ నెల 10న ఓయూను సందర్శించనున్న ముఖ్యమంత్రి

హైదరాబాద్,డిసెంబర్6,(నిజం చెప్తుతాం)
చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) రూపురేఖలను మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. కార్పొరేట్ వర్సిటీలకు దీటుగా, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో ఓయూను



అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్లకు పైగా వెచ్చించాలని నిర్ణయించింది. ఈ బృహత్ ప్రణాళిక అమలుపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.



### ఫ్రాన్స్‌లో క్రిస్మస్ వేడుకలపై
## కారు బీభత్సం

**10 మంది దుర్మరణం**

- గ్వాడెలోప్‌లోని సెయింట్-ఆన్‌లో జనం పైకి దూసుకెళ్లిన కారు
- డ్రైవర్‌కు అనారోగ్యం కారణంగానే ప్రమాదం జరిగిందని అనుమానం

డిసెంబర్6,(నిజం చెప్తుతాం)
ఫ్రాన్స్‌లో క్రిస్మస్ పండుగకు ముందు ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. ఫ్రాన్స్ ఓవర్సీస్ రీజియన్ అయిన గ్వాడెలోప్‌లోని సెయింట్-ఆన్‌లో క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లలో ఉన్న జనసమూహంపైకి ఒక కారు దూసుకెళ్లింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం జరిగిన ఈ ఘోర ప్రమాదంలో 10 మంది మరణించగా, మరో 9 మంది గాయపడ్డారు.

### హిల్ట్ పాలసీపై స్టేకు
## హైకోర్టు నిరాకరణ

- ఇది కేవలం విధానపరమైన ప్రకటనేనన్న ప్రభుత్వ వాదనతో ఏకీభావం
- కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు
- కాలుష్య పరిశ్రమల తరలింపుకే పాలసీ తెచ్చామన్న అడ్వకేట్ జనరల్
- మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమంటూ పిటిషనర్ల ఆందోళన





హైదరాబాద్,డిసెంబర్6, (నిజం చెప్తుతాం)
హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

### మా స్నేహంపై ఎవరికీ
## వీటో అధికారం లేదు

### అమెరికాకు జైశంకర్ పరోక్ష సందేశం

- పుతిన్ భారత పర్యటన నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు
- రష్యాతో భారత బంధం ప్రత్యేకమైనదని వ్యాఖ్య
- విదేశాంగ విధానం అంటే ఇతరులను సంతోష పెట్టడం కాదన్న జైశంకర్



న్యూఢీల్లీ,డిసెంబర్6,(నిజం చెప్తుతాం)
భారత్ తన భాగస్వాములను ఎంచుకునే విషయంలో పూర్తి స్వేచ్ఛ ఉందని, తమ దేశ సంబంధాలపై ఏ దేశానికీ 'వీటో' అధికారం లేదని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజా భారత పర్యటన నేపథ్యంలో, ఈ పరిణామం అమెరికాతో సంబంధాలను క్లిష్టతరం చేస్తుందా? అన్న ప్రశ్నకు ఆయన ఈ విధంగా బదులిచ్చారు. హెచ్‌టీ లీడర్‌షిప్ సమ్మిట్‌లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గడిచిన 70-80 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా అనేక భౌగోళిక, రాజకీయ మార్పులు చోటుచేసుకున్నప్పటికీ, భారత్-రష్యా మధ్య సంబంధాలు అత్యంత స్థిరంగా కొనసాగాయని జైశంకర్ అన్నారు. ఇతర దేశాలతో రష్యాకు, అలాగే వేరే దేశాలతో భారత్‌కు సంబంధాలలో హెచ్చుతగ్గులు ఉన్నా, భారత్-రష్యా బంధం మాత్రం నిలకడగా ఉందని గుర్తుచేశారు.

# హోంగార్డుల పాత్ర శాంతి భద్రతలు,ప్రజా భద్రతలలో ముఖ్యం





### - హోంగార్డ్ల పనితీరు మరింత ప్రశంసనీయం..పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

రామగుండం డిసెంబర్ 6,( నిజం న్యూస్)హోంగార్డుల పనితీరు బాగుందని,విధి నిర్వహణలో హోంగార్డుల త్యాగం, బలిదానాలు మరువలేనివని, ప్రశంసనీయం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో శనివారం 63 వ హోంగార్డు రైసింగ్ డే వేడుకల సందర్బంగా హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ లో హోంగార్డ్ సిబ్బంది పరేడ్ నిర్వహించడం జరిగింది.ఈ పరేడ్ కి కమాండర్ గా హోంగార్డ్ ఆర్ ఐ పెద్దన్న వ్యవహరించారు.పరేడ్ కి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథులుగా హాజరై గౌరవ వందనం స్వీకరించి తరువాత సిబ్బంది ప్రదర్శనని పరిశీలించారు.అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... హోంగార్డుల సేవలు ప్రశంసనీయం,పనితీరు ప్రశంసనీయమని శాంతిభద్రత లు, ట్రాఫిక్,క్రైమ్ నివారణ, కమ్యూని టీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తు అత్యవసర పరిస్థితుల్లో హోమ్ గార్డులు చూపే అంకితభావం ప్రశంసనీయం అన్నారు.జిల్లా హోమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ,సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు ప్రశంస పత్రాలను అందజేశారు.కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో పోలీస్ అధికారులతో కలిసి,సీపీ పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు.ఈ పరేడ్ కార్యక్రమంలో.. అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర గౌడ్,ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్,ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, శేఖర్,మల్లేశం,సంపత్, ఆర్ఎస్ఐలు హోంగార్డ్ సిబ్బంది ఏఆర్ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు భద్రత, మనోధైర్యం కల్పించడమేమా లక్ష్యం





### - ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి
### - గోదావరిఖని1టౌన్ పరిధిలో బాంబు స్క్వాడ్,జాగిలాలతో ప్రజల భద్రత మనోధైర్యం కలిపివిస్తృత తనిఖీలు

రామగుండం డిసెంబర్ 6,( నిజం న్యూస్)బ్లాక్ డే సందర్బంగా.. గోదావరిఖని1టౌన్ పోలీసులు అలర్ట్ అయ్యారు.గోదావరిఖని పట్టణ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి నేతృత్వంలో..పట్టణం లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.పారిశ్రామిక నగరంలో రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు. పట్టణంలోని, గోదావరిఖని బస్టాండ్,ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లక్ష్మి నగర్ వ్యాపార సముదయాలలో, రమేష్ నగర్,అడ్డగుంట పల్లి తోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా సోదా చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉ ఒడే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్తో తనిఖీలు చేపట్టారు.బస్టాండ్ ప్రాంతాన్ని బాంబు స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు జరిపింది.అనుమానం వచ్చిన వస్తువులను బ్యాగ్ లను జాగిలాలతో సోదాలు చేశారు. తనిఖీ లలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,బాంబు స్క్వాడ్,డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలే లక్ష్యం..కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### - ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేయండి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



రామగుండం డిసెంబర్ 6, (నిజం న్యూస్)పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతియుత వాతావరణంలో..ఎన్నికలే నిర్వహణ లక్ష్యంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల లలో భాగంగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న స్టాటిక్ సర్వేలేయన్స్ చెక్ పోస్ట్ ను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. వాహన తనిఖీల వివరాల రిజిస్టర్ ను సీపీ తనిఖీ చేశారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం,ఇతర వస్తువులను అక్రమ రవాణాకు ప్రయత్నించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని, అధికారులకు సూచించారు.ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి,అట్టి వాహనాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.సిబ్బంది వాహనాలను తనిఖీ సమయంలో తగిన జాగ్రత్త లు రేడియయం జాకెట్స్ వేసుకోవాలని,లైట్స్ అందుబాటులో.. ఉంచుకోవాలని స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని,ఎప్పుడు అప్రమత్తం గా ఉండాలని సూచించారు.పెద్దపల్లి జోన్ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్ ల్ వద్ద నిత్యం వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్బంగా సీపీ తెలిపారు.అనంతరం గర్రెపల్లి గ్రామం మేజర్ గ్రామ పంచాయతీ, సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమీషనర్ సందర్శించారు. ముందస్తు సమాచారాల్ని సేకరించి ఏలాంటి సంఘటనలు ప్రచారం సమయంలో,పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజున, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎలాంటి అవాంఛినిఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు లు అమలు చేయాలనీ.ఏ సమాచారం వచ్చినా, వెంటనే స్పందన తప్పనిసరి"అని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై, ట్రబుల్ మాంగర్స్ పై 24/7 పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,ఎస్ ఐ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ..

రామగుండం డిసెంబర్ 6, (నిజం న్యూస్) గోదావరిఖని, సప్తగిరి కాలనీ:స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ను రామగుండం పోలీస్ కమిషనర్ సి.పీ. అంబర్ కిశోర్ ఝా (ఐపీఎస్) నేడు పంపిణీ చేశారు. మొత్తం 18 మంది విద్యార్థులకు నాసా రూపొందించిన ప్రత్యేక కిట్స్ను అందజేశారు.ఈ సందర్భంగా.. కమిషనర్ గారు విద్యార్థులతో మాట్లాడుతూ,వారు నాసా ప్రాజెక్ట్ "గెలాక్టిక్ కాలనీ–ఫ్యూచర్స్టిక్ సెటిల్మెంట్ విత్ ఇన్ ద గెలాక్సీ"(థీమ్: స్పేస్ కాలనీ)లో మరింత మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.చిన్న వయసులోనే అంతరిక్షంపై అవగాహన పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను ఆయన అభినందించారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు కొత్త పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు.భూమి నివాసయోగ్యం కాని పరిస్థితులలో అంతరిక్ష వాతావరణంపై అవగాహన పెంచుకోవడం భవిష్యత్తులో ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం నాసా ప్రత్యేకంగా తయారుచేసిన టీషర్టులు,పెన్లు,నోట్బుక్లు విద్యార్థులకు అందజేసి వారిని ప్రోత్సహించారు.కార్యక్రమంలో..పాఠశాల అకాడమిక్ డీన్ వెంకటస్వామి,సి–బ్యాచ్ ఇన్చార్జ్ అనిల్,నాసా ఇన్చార్జ్ ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య మేడం,జోనల్ ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు గారు అభినందించారు.



# ఘనంగా..అంబేద్కర్ 69 వ వర్ధంతి





రామగుండం డిసెంబర్ 6, (నిజం న్యూస్) భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ,వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు ఉదయం స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం సమీపంలోని "టీ" జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం కార్పోరేషన్ అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో..జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రామగుండం శాసనసభ్యులు హాజరై,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రామగుండం శాసనసభ్యులు మరియు కార్పోరేషన్ ఎస్సి విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ మాట్లాడుతూ,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మరియు బడుగుబలహీన వర్గాలకు ఎంతో మేలు చేయడంతో పాటు, రిజర్వేషన్లను కల్పించిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దని,ఆయన రచించిన రాజ్యాంగంలోని,ఆర్టికల్ 3 ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం జరిగిందని,ఎస్సి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదింపజేయడం జరిగిందని,42% బీసీ రిజర్వేషన్ బిల్లు కొరకై పోరాటం చేస్తున్నామని,ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే,రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా,ఇక్కడి కార్మిక, కర్షక,విద్యార్థి,నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమిస్తున్నామని అందులో భాగంగా రామగుండంలో 1ఐ800 మెగావాట్ల విద్యుత్ కేంద్రము కాబినెట్ తీర్మానం జరిగిందని,అతి త్వరలోనే ప్రారంభం కాబోతున్నదని,ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్,బొంతల రాజేష్,మహంకాళి స్వామి,తిప్పారపు శ్రీనివాస్,ఎండీ. ముస్తఫా,గట్ల రమేష్, పాతపెల్లి ఎల్లయ్య,బాలరాజ్ కుమార్, నెలికంటి రాము,కొమ్ము వేణు,దొంత శ్రీను,కొప్పుల శంకర్,పంజా శ్రీనివాస్,మడిపెల్లి మల్లేష్,ధూళికట్ట సతీష్,నాజీమ్,కొటం సతీష్,గడ్డం శ్రీనివాస్,కుందూరు శ్రీనివాస్ రెడ్డి,రవి యాదవ్,సింహాచలం,దాసరి ఉమా సాంబమూర్తి,గంగ శ్రీనివాస్,మాటూరి సత్య ప్రసాద్,కోంద్ర కుమార్,జనగామ శివ,మొభీన్,అనుమ రాములు,మారుపాక శంకర్,కుంట సది, కనుకుంట్ల అశోక్,గుండేటి శంకర్,నాగబూషణం గౌడ్,బెంద్రం రాజిరెడ్డి, సమ్మెట స్వప్న,వనమాల, రవళి,ఉప్పరపల్లి లక్ష్మయ్య,గుమ్మడి రవి,భాస్కర్,విశాల్, వంగ వీరస్వామి,అంబేద్కర్ సంఘం నాయకులతో పాటు,అధిక సంఖ్యలో.. నాయకులు, కార్యకర్తలు,బస్టాండ్ ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

వలిగొండ డిసెంబర్ 6 (నిజం చెపుతాం) భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు అంజయ్య మాజీ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్రోజ్, బేడ బుడగ జంగాల నాయకులు మత్తు రాములు, మల్లేష్, పోలేపాక సత్యనారాయణ, కూచిమల్ల భగవంతు, మల్లం నరేష్, కూచిమల్ల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి ఘన నివాళులు..

### -యువజన సంఘం అధ్యక్షులు పెద్దల సుధాకర్ ఆధ్వర్యంలో

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 06, (నిజం చెపుతాం) :- భారతదేశానికి ఆత్మగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దల సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం అంబేద్కర్ గారికి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం బాలనరసింహ, శివ, రవి కిరణ్, అరుణ్, వంశీ, మనీ, శ్రీకాంత్, మహేందర్, నవీన్, సంపత్ ,శివ, మరియు మాజీ అధ్యక్షులు వివిధ పార్టీ నాయకులు ప్రతినిధులు పాల్గొనడం జరిగింది..



# సాయి ఈశ్వర చారి మృతి కాంగ్రెస్,బిజెపి ప్రేరేపిత హత్యే

### -బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి

వలిగొండ డిసెంబర్ 6 (నిజం చెపుతాం)మండల కేంద్రంలోని బీసీ సంఘం, ఎస్సీ సంఘం, మాల మహానాడు, స్వర్ణకారుల సంఘాల ఆధ్వర్యంలో సాయి ఈశ్వర చారి మృతిపై రహదారి పై రాస్తారోకో నిర్వహించడం జరిగినది. సాయి ఈశ్వర చారి మృతి బీసీలకు 42 శాతం బీసీలకు ఉద్యోగ, రాజకీయ, విద్యకు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పెద్దలు రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో మాట ఇచ్చి మడమ తిప్పడం గురించి, అదే విధంగా బిజెపి పార్టీ బీసీలకు 42 శాతం పార్లమెంట్లో 9వ షెడ్యూల్లో చేర్చడానికి పార్లమెంట్లో మాట్లాడకపోవడం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్, బిజెపి పార్టీల నిర్లక్ష్య కారణంగానే సాయి ఈశ్వర్ మనస్థాపంతో ఒంటిపై కిరోసిన్ పోసుకొని కాల్చుకోవడం జరిగినది. అనంతరం అక్కడి స్థానికులు గాంధీ హాస్పిటల్ కి తరలించడం జరిగినది. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు సాయి ఈశ్వర్ మరణించడం జరిగినది. ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ సాయి ఈశ్వర్ చావుతో కాదు పోరాటంతోనే మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామచందర్ మాట్లాడుతూ సబ్బండ జాతులలో ప్రభుత్వాలపై పోరాటం చేయాలని అన్నారు. స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి, మండల మాజీ జడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్ పల్సం రమేష్ మాట్లాడుతూ సాయి ఈశ్వర్ మృతి బాధాకరమని అతని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమండ్ల యాదగిరి, సిపిఎం జిల్లా నాయకులు గర్దాసు నరసింహ, బి నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసచారి, నానచర్ల రమేష్, లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రాజ్యాంగపరంగా మేమెంతో.. మాకంత.. రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, పబ్బు స్వామి, దాసోజు విఠలాచారి, సిహెచ్ వెంకటరమణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, సందెయ్య, షాబుద్దీన్, మునుకుంట్ల అశోక్, సత్యనారాయణ రావు, మల్లం నరేష్, కూచిమల్ల నాగేందర్, శ్రీనివాస చారి, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారికంగా ప్రకటించిన సర్పంచ్ అభ్యర్థులు.

వేలేరు డిసెంబర్ 6(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం కన్నారం గ్రామం క్లస్టరలోని చాపగాని తండా, దుబ్బాతండా, దాసు తండా, గుగులోత్ పుని లకుపతి ఏకగ్రీవం కాగా మూడో విడత నామినేషన్లో కన్నారం సర్పంచ్ అభ్యర్థుల స్థానాలకు పోటీ చేసిన మిడిదొడ్డి రమేష్,జన్నె రవీందర్, దప్పు నాగరాజు, వేల్పుల రవి సర్పంచ్ గా పోటీ చేయగా పది వార్డు మెంబర్లు స్థానాలకు 24 మంది వార్డు మెంబర్లు బరిలో ఉన్నారు.అభ్యర్థులును శనివారం రోజున అధికారులు అధికారం పూర్వకంగా ప్రకటించారు.

# నిర్మల్ లో 63వ హెూంగార్డుల రైజింగ్ డే ఘనంగా నిర్వహణ





### - హెూంగార్డు కుటుంబాలకు అండగా ఉంటాం నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్

డిసెంబర్ 6 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)అసాధారణ కర్తవ్యనిర్వహణ చేసిన హెూంగార్డులకు ప్రత్యేక ప్రశంసలు బాధ్యతయుతంగా పనిచేసే ప్రతి ఒక్క హెూంగార్డు అధికారికి నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ జి జానకి షర్మిల ఐపిఎల్ ప్రజా భద్రత విపత్తు నిర్వహణ ట్రాఫిక్ నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ వంటి అనేక కీలక రంగాలలో హెూంగార్డులు పోలీస్ శాఖకు మద్దతుగా నిలుస్తూ అంకిత భావం క్రమశిక్షణ నిస్వార్థ సేవలతో సమాజానికి విశేష సేవలను అందిస్తున్నారు హెూంగార్డుల ఈ మహెూన్నత సేవలకు గుర్తింపుగా తెలుపుతూ నేడు నిర్మల్ జిల్లాలో సాయుధ పోలీస్ కార్యాలయంలో 63వ హెూంగార్డుల రైజింగ్ డేను ఘనంగా నిర్వహించారు మొట్టమొదటిగా పెరేడ్ తో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ముందుగా హెూంగార్డులకు జిల్లా పోలీస్ అధికారి డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ గారికి గౌరవ వందనం సమర్పించారు అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నివారణ లా అండ్ ఆర్డర్ నిర్వహణ కమ్యూనిటీ పోలీసింగ్ విపత్తు స్పందన యువసర సేవల్లో అసాధారణ కర్తవ్యాన్ని నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్క హెూంగార్డుకు అధికారికి నా ప్రత్యేకమైన సెల్యూట్ తెలియజేస్తున్నాను అని అన్నారు హెూంగార్డుల సంక్షేమం నైపుణ్యాభివృద్ధికి పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి మద్దతు ఎప్పుడు ఉంటుందని ఫిట్నెస్ ఐక్యతను పెంపొందించే విధంగా హెూంగార్డ్ అధికారులు ఉండాలన్నారు అనంతరం హెూంగార్డు అధికారులు వారి సంక్షేమనం నిమిత్తం జిల్లా ఎస్పీకి వినతి పత్రాలు అందజేశారు హెూంగార్డుల సంక్షేమం పట్ల ఇది వరకే జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ప్రత్యేక చొరవతో హెూంగార్డుల కుటుంబాలకు కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రత్యేకంగా చేపట్టడం జరిగింది అందులో భాగంగా హెూంగార్డ్ కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన 20 మంది విద్యార్థులకు అలాగే సేవల్లో ఉండగానే మరణించిన హెూంగార్డుల పిల్లలకు ప్రతి ఒక్కరికి పదివేల చొప్పున విద్యాసాయం చెక్కులు, నవీన్ జువెల్లర్స్ యజమాన్యం సహకారంతో అందజేశారు వర్షాకాలం డ్యూటీలలో సౌకర్యార్థం రైన్ కోట్ జరిగిండ్లు పంపిణీ చేశారు హెూంగార్డుల కోసం ఎవరు చేపట్టని విధంగా మూడు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం ప్రవేశపెట్టడం జరిగింది గతంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన ముగ్గురు హెూంగార్డుల కుటుంబాలకు 38 లక్షల తొక్కున ఇన్సూరెన్స్ టైం అందజేయడంలో సాయాన్ని అందించారు ఈ హెూంగార్డుల రైజింగ్ డే వేడుకలకు జిల్లా ఎస్పీజీ జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్రెడ్డి బైంసా ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్ ఇన్స్పెక్టర్లు ఆర్ ఐ లు ఎస్సైలు ఆర్ఎస్ ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి బేస్ బాల్ యు 14 17 సంవత్సరాల బాలబాలికల జట్టు ఎంపిక

డిసెంబర్ 6 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్మల్ ఆధ్వర్యంలో తేదీ 8 12 2025 సోమవారము రోజున ఎన్టీఆర్ మినీ స్టేడియం లో నిర్మల్ లో యు 14 17 సంవత్సరాల బాలబాలికలకు బేస్ బాల్ నిర్మల్ జట్టు ఎంపిక నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ రవీందర్ గౌడ్ తెలిపారు ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు తమ పాఠశాల నుండి బోను ఫైడ్ ప్రజెంట్ క్లాస్ ప్రస్తుతము చదువుతున్న తరగతి పుట్టినరోజు పత్రము గత సంవత్సరం ప్రోగ్రెస్ కార్డు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ తో ఉదయం 8 గంటలకు క్రీడాకారులు రిపోర్ట్ చేయగలరు గమనిక యు 14 సంవత్సరాల బాల బాలికలు కట్ ఆఫ్ డేట్ ఒక 1/1/2012 యు 17 సంవత్సరాల పాల బాలికలు కట్ ఆఫ్ డేట్ 1/1/2009ఒకటి ఒకటి రెండు వేల తొమ్మిది కన్వీనర్ మునీందర్ రాజు పి జి హెచ్ ఎం జెడ్ పి హెచ్ ఎస్ చించోలి బి ఆర్గనైజర్ కే అన్నపూర్ణ పిడి జెడ్పిహెచ్ఎస్ చించోలి బి కాంట్రాక్ట్ నెంబర్ 9440 51 2607 రిపోర్ట్ చేయాలని వారు తెలిపారు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నిర్మల్ 99 511 98890 ఈ నంబర్లను సంప్రదించాలని తెలిపారు

# పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కార దిశగా ఆలోచిస్తున్నా న్యాయ పోలీస్ శాఖ






డిసెంబర్ 6 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) జాతీయ లోక్ అదాలత్ ఏర్పాట్లపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే ప్రధాన ఉద్దేశం జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ డిసెంబర్ 21 2025న నిర్మల్ జిల్లాలో జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న క్రిమినల్ కాంపౌండ్ కేసులను వేగవంతంగా సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఈరోజు నిర్మల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి అధ్యక్షతన వహించారు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ సహా పోలీస్ శాఖ అధికారులు కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు ఎస్పీ పోలీస్ అధికారులను కోర్టు డ్యూటీ అధికారులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు లోక్ అదాలత్ కోసం కేసుల జాబితాను సిద్ధం చేయాలన్నారు సమన్వయ సమావేశాలు నిర్వహించి పోలీసు న్యాయ విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసి లోక్ అదాలత్ ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పోలీసు శాఖ పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వాణి పాటు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ జిల్లా లీగల్ సర్వీస్ జిల్లా అథారిటీ సెక్రెటరీ రాధిక జిల్లా పోలీసు అధికారులు జ్యూడిషియల్ అధికారులు పబ్లిక్ క్లాసిక్యూటర్లు కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు

# నేరడిగొండ జాతీయ 44వ రహదారిపై 33 ఫీట్ల భారీ శివలింగం తరలింపు

నేరడిగొండ డిసెంబర్ 06( నిజం న్యూస్, రిపోర్టర్ ): ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని 44 వ జాతీయ రహదారిపై తమిళనాడులోని పట్టి కాడు గ్రామము నుండి ప్రపంచంలోనే అతిపెద్ద 33 ఫీట్ల పొడవైన భారీ సహస్ర మహా శివలింగమును ప్రత్యేకమైన లారీలో బీహార్ లోని పాట్నా చంపారం జిల్లా విరాట్ రామాయన్ మందిర్ కు తీసుకు వెళ్తున్నారు. శనివారం నేరడిగొండ నుండి వెళుతున్న సమయంలో అతిపెద్ద శివలింగాన్ని గమనించిన స్థానికులు శివలింగానికి పూజలు చేసి సెల్ఫీలు దిగుతూ ఆనందపడ్డారు. అయితే ఈ శివలింగానికి ఎస్కార్ట్ గా హైవే పెట్రోలింగ్ పోలీసులు ఉన్నారు.



# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




డిసెంబర్ 6( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) గ్రామ పంచాయితీ ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ ఏపీఓలు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు జారీ చేశారు శనివారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్నికల వీధుల్లో పాల్గొనబోయే పీఓ ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కలెక్టర్ అజరయ్యారు శిక్షకులు అందిస్తున్న శిక్షణ సరళిని ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో పిఓల పాత్ర కీలకమని తెలిపారు మండలాల వారీగా పి ఓ లకు ఏపీఓలకు ఎన్నికల విధులపై శిక్షణ ఇస్తున్నామని వివరించారు పిఓ లు బాధ్యతాయుతంగా తమ విధులు పూర్తి చేయాలన్నారు పిఓలకు ఎన్నికల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు అధికారులకు సమయపాలన క్రమశిక్షణ అత్యంత కీలకమని చెప్పారు ఎన్నికల విధులు పారదర్శకంగా జవాబుదారితనంతో కచ్చితత్వంతో నిర్వర్తించాలని వివరించారు ఎన్నికల నియమావళిని అనుసరించి అధికారులకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని అన్నారు ఎటువంటి సందేహాలు ఉన్నా పై అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు ఎన్నికల విధులపై పి ఓ లకు పలు ప్రశ్నలు అడిగారు కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు అధికారులు జవాబులు ఇచ్చారు ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి డిపిఓ డిఇఓ దర్శనం భోజన్న తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో సుశీల్ ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారుఖు

# కుమారి లో బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

నేరడిగొండ డిసెంబర్ 06(నిజం న్యూస్ ప్రతినిధి ):ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామం లో ఈ రోజు బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న గ్రహీత భారత తొలి న్యాయశాఖ మాత్యులు పేద పీడిత ప్రజల మహెూన్నతుడు అని అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు కొత్తపెల్లి భూమన్న అన్నారు. అనంతరం గ్రామ పెద్దలు యువకులు బాబాసాహెబ్ అంబేద్కర్ కి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్ర విట్టల్, అగ్గిమల్ల భూమేష్,ప్రభాకర్ గౌడ్, బ్రహ్మం గౌడ్ ఎరేకర్ రాజేశ్వర్ జొన్నల అశోక్, ఆరెపల్లి రమణయ్య, రాజన్న, ఇట్టపురపు చిన్నయ్య, ఎగ్గిడి నారాయణ, బందేన్న, గజ్జల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి నూతన అధ్యక్షులు వెడ్మా బొజ్జు పటేల్ ని కలిసిన కాంగ్రెస్ మాజీ డిసిసి శ్రీ హరిరావు ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ కోటా లక్ష్మణ్

డిసెంబర్ 6 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నూతన డిసిసి అధ్యక్షులు వేడ్మా బొజ్జు పటేల్ ని శనివారం రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయాన్ని ప్రతి ఒక్కరు కొనసాగించాలని పేదల పెన్నిధి డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ అని ఆయన తెలిపారు బాబాసాహెబ్ కు పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనాన్ని పాటించారు అనంతరం విశ్రాంతి భవనంలో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోటా లక్ష్మణ్ డిసిసి అధ్యక్షులు వేడ్మా బొజ్జును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బాగోగులు స్థానిక సంస్థల ఎలక్షన్లలో అత్యధికంగా కాంగ్రెస్ సర్పంచులే గెలుపుకు కృషి చేయాలని ఈ సందర్భంగ విషయాలను విశ్లేషించారు ఈ సందర్భంగా పార్టీని కూడా బలోపేతం చేయాలని డిసిసి వేడ్మా బొజ్జు పటేల్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు

# ఆర్మీ జవాన్ కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

నేరడిగొండ డిసెంబర్ 06(,నిజం న్యూస్, రిపోర్టర్ ):ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లో గల దన్నూరు డి గ్రామానికి చెందిన సాబ్లె శ్రవణ్ ఇటీవల ఇండియన్ ఆర్మీలో చేరి శిక్షణ పూర్తి చేసుకుని తన స్వగ్రామానికి వచ్చిన ఆర్మీ జవాన్ సాబ్లే శ్రావణ్ ను ధన్నూర్-డి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలతో, శాలువాలతో సత్కరించారు. దేశ సేవలో పాల్గొనే భాగ్యం తమ గ్రామానికి దక్కడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. స్వాగతం పలికిన వారిలో తిత్రే అమర్ సింగ్, కృష్ణ, సాబ్లే అమర్ సింగ్, దరం సింగ్, రోహిదాస్, అనిల్,అర్జున్, వినీల్, తదితరులు ఉన్నారు.



# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### - క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ డిసెంబర్ 06(నిజం చెపుతాం)ఇచ్చొడ మండల కేంద్రంలోని సాత్ నంబర్ గ్రామ సమీపంలో శనివారం హైవే రోడ్డు పై ఇంద్రవెల్లి నుండి కుంటాల వెళ్తున్న కారును కంటైనర్ వెనకనుంచి ఢీ కొట్టింది. అటుగా వెళ్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘటన స్థలానికి చేరుకొని తక్షణమే అంబులెన్స్ ను పిలిపించి క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు మనో ధైర్యం నింపారు. ఆయన వెంట నాయకులు తుల శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, సుధాకర్, దేవేందర్ రెడ్డి, రాథోడ్ రమేష్ తదితరులు ఉన్నారు.



# అన్నదానం నిర్వహించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### - పురాతనమైన బరంపూర్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు పూజలు

ఇచ్చోడ డిసెంబర్ 06 (నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని బరంపూర్ గుట్టపై గల అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబ సమేతంగాదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరియు మాజీ మంత్రి జోగు రామన్న పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్మాట్లాడుతూ.. ప్రతీ శనివారం పురాతనమైన ఈ బరంపూర్ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, తాను మొక్కుకున్న సందర్భంగా ఈ శనివారం తనకు అన్నదానం నిర్వహించే అదృష్టాం కలిగిందన్నారు. ఈ ఆన్లైన్ కాలంలో సైతం ప్రజలు భక్తి మార్గంలో నడవడాన్ని చూసి సంతోషం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



డిసెంబర్ 6 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) భారత రాజ్యాంగ రూపశిల్పి సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అర్జీయూకేటీ బాసర వి సి ప్రొఫెసర్ ఎ గోవర్ధన్ అన్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అర్జీయూకేటీ బాసరలో ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ట్రిబుల్ ఐటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ ఓ ఎస్ డి ప్రొఫెసర్ ఈ మురళీదర్శన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కులపతి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దళిత బహుజనుల పక్షపాతని వారి జీవితాలను మెరుగుపరిచే అందుకే ఆయన కట్టిన దీక్షతో దళితులకు రాజ్యాంగంలో ప్రాధాన్యత కల్పించాలని రాజ్యాంగ నిర్మాత అని ఉపకులపతి ఏ గోవర్ధన్ ఆయన అన్నారు

# కాంగ్రెస్‌లో చేరిన ఏకగ్రీవ సర్పంచ్ ఉప సర్పంచ్



ఇచ్చోడ డిసెంబర్ 06 నిజం చెపుతాం):నేరడిగొండ మండలంలోని కొరిటికల్ (కే) గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆత్రం భీం రావు, ఉప సర్పంచ్ కటారే నూర్ సింగ్‌లు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని క్యాంప్కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల అభివృద్ధి బాధ్యతను తాను నెరవేర్చుతానని హామీ ఇచ్చారు. అధికార పార్టీలో ఉంటేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే 10 లక్షలుతో పాటు, తనకు లభించే నిధుల ద్వారా మరో 10 లక్షలు మంజూరు చేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, అర్క సీతారాం పటేల్, సిడం జనార్ధన్, ఆత్రం చిత్రు, మహాదు కరోబారి నాయకులు ఆత్మ డైరెక్టర్ అందు సింగ్, మాజీ ఉప సర్పంచ్ సాబ్లే నూర్ సింగ్, పవర్ విఠల్, సాబ్లే కార్తర్ సింగ్, జట్వే షేర్ సింగ్, అర్క అనిల్, గోతి గణేష్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి





**- బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

డిసెంబర్ 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి ఎంతో సేవ చేశారని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు తాజా మాజీ కౌన్సిలర్లు మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి సీనియర్ నాయకులు రావుల రామనాథ్ పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ నిర్మల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్ తో పాటు పట్టణ మండల నాయకులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు


# కాంగ్రెస్‌లో చేరిన ఏకగ్రీవ సర్పంచ్ ఉప సర్పంచ్



ఇచ్చోడ డిసెంబర్ 06 నిజం చెపుతాం):నేరడిగొండ మండలంలోని కొరిటికల్ (కే) గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆత్రం భీం రావు, ఉప సర్పంచ్ కటారే నూర్ సింగ్‌లు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని క్యాంప్కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల అభివృద్ధి బాధ్యతను తాను నెరవేర్చుతానని హామీ ఇచ్చారు. అధికార పార్టీలో ఉంటేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే 10 లక్షలుతో పాటు, తనకు లభించే నిధుల ద్వారా మరో 10 లక్షలు మంజూరు చేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, అర్క సీతారాం పటేల్, సిడం జనార్ధన్, ఆత్రం చిత్రు, మహాదు కరోబారి నాయకులు ఆత్మ డైరెక్టర్ అందు సింగ్, మాజీ ఉప సర్పంచ్ సాబ్లే నూర్ సింగ్, పవర్ విఠల్, సాబ్లే కార్తర్ సింగ్, జట్వే షేర్ సింగ్, అర్క అనిల్, గోతి గణేష్ తదితరులు ఉన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి

**- నివాళులర్పించిన కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్**





భద్రాచలం డిసెంబర్ 6(నిజం చెపుతాం న్యూస్)కొత్తగూడెం జిల్లా:రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్, 69వ వర్ధంతి సందర్భంగా,టీడీపీ%-%జనసేన బలపరుస్తున్న బీజేపీ కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్ భద్రాచలం అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,"డా. అంబేద్కర్, రాజ్యాంగ దృష్టి దేశ ప్రజాస్వామ్యానికి శాశ్వత పునాది. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం,విద్యా సాధికారత మార్గాలను అనుసరించటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత. ప్రత్యేకించి దళితులు, గిరిజనులు, పేదలు అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అంబేద్కర్ భావజాలమే మా కార్యాచరణకు మార్గదర్శకం" అని తెలిపారు.అలాగే భద్రాచలంలో సామాజిక న్యాయం, విద్య, ఉపాధి అవకాశాల పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ%-%టీడీపీ%-%జనసేన నాయకులు కుంజా ధర్మా, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాస్, కుంజా సంతోష్, ముత్యాల శ్రీనివాస్, ములిశెట్టి రాంమోహన్ రావు, నిడదవోలు నాగబాబు, బండి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మానే ప్యానల్ గెలుపు కోరుతూ ఎమ్మెల్సీ ప్రచారం



భద్రాచలం డిసెంబర్ 6(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం,గోండ్వాన దండకారణ్యం పార్టీ, ఆదివాసి జేఏసీ మద్దతుతో బిఆర్ఎస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, ఈ కూటమి వార్డు సభ్యుల విజయాలను కోరుతూ పట్టణంలోని 15,17 వార్డులో ఎమ్మెల్సీ తాత మధు శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.భద్రాచలం గ్రామ సర్పంచిగా అన్ని అర్హతలు ఉన్న మానే రామకృష్ణ గెలిచి తీరుతారని ఆయన జోష్యం చెప్పారు. ప్రజలకు సేవ చేసే వారిని ప్రజలు గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. ఆనాటి బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగా ఉపకరించాయో ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈనెల 11వ తేదీన జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ కూటమిని గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ,స్థానిక నాయకులు వార్డ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఏఎంసీ కాలనీలో అంబేద్కర్ 69వ వర్ధంతి

**- పండ్లు రొట్టెలు పంపకం చేసినారు.**

**- మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్,**



భద్రాచలం డిసెంబర్ 6(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారంఏఎంసీ కాలనీలో అంబేద్కర్, 69వ వర్ధంతి సందర్భంగా పండ్లు రొట్టెలు పంపకం చేసినారు.మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ మాట్లాడుతూ అంబేద్కర్, ఉన్నప్పుడు ఎన్నో సేవా కార్య క్రమాలు చేశారని ఆయన సామాజిక అసమానతల మీద అనేక పోరాటాలు చేయడమే కాకుండా వెనక బడ్డ కులాలకు రాజకీయ అవగాహన కల్పించడమే కాకుండా సామాజిక న్యాయ శాఖా మంత్రిగా పదవి చేపట్టిన ఘనుడని కొనియాడారు. కేవలం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అసమానతలకు అతీతంగా ఇప్పుడు అందరూ బతుకుతున్నారని సామాజిక సమానత్వం కల్పించి ప్రతి ఒక్క జీవికి జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కులు కల్పించి ఆయన ఎనలేని సేవలు చేసిన ఆ మహానుభావుడు ఈరోజు మరణించిన రోజు అని సందర్భంగా తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో చీ క ట ద శ ం బ ా బ ు యేసు,రామకృష్ణ,శాంతిరాజు,మంజువాని,సత్యవతి,సుహాసిని,సుజాత, దుర్గ, అంది హరీష్,నాని, శ్యామ్ తదితలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం ఆత్మాహుతి

**- కిరోసిన్ పోసుకొని నిప్పి పెట్టుకున్న సాయి ఈశ్వర్ చారి**

**- ఈశ్వర్ మరణానికి సీఎం రేవంత్ దే బాధ్యత**

**- ఇది ప్రభుత్వ హత్య**

**టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**





భద్రాచలం డిసెంబర్ 6(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఆత్మహత్య యత్నం చేసిన సాయి ఈశ్వర్ చారి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. వారి మరణం వారి కుటుంబానికి తెలంగాణకు తీరని లోటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు చెందిన క్యూ న్యూస్ కార్యాలయం వద్ద సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించడం ప్రభుత్వ హత్య గా టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు రేవంత్ రెడ్డి రాక్షస రాజకీయ క్రీడలో ఈశ్వర్ బలి కావడం చాలా బాధాకరమైన సంఘటన. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేనప్పుడు ఎందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తానని చెప్పి అమలు చేయకుండా స్థానిక ఎన్నికలకు పోవడం వల్ల ఈశ్వర్ చారి మరణం సంభవించినది. ఈశ్వర్ చారి ఆత్మ బలిదానం చేసుకోవడం చాలా బాధాకరం. బాధిత కుటుంబాన్ని టిఆర్ఎస్ (డి) అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు బలిదానాలు పరిష్కారం కాదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ (డి) పార్టీ నాయకులు కృష్ణ, పార్వతి, ఆమని, ఝాన్సీ, బిందు, కీర్తన, సృజన, శిరీష , రాణి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో హరిశ్చంద్ర నాయక్ జోరు ప్రచారం



భద్రాచలం డిసెంబర్ 6(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పంచాయతీ ఎన్నికలు దగ్గరపడుతున్న సందర్భంగా ప్రధాన పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేస్తుండగా, టీడీపీ%-%జనసేన%-%బీజేపీ కూటమి తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బాణావత్ హరిశ్చంద్ర నాయక్ బరిలో నిలిచారు. అభివృద్ధి లక్ష్యాలను సాధించడం, గ్రామంలోని కీలక సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుని ఆయన ప్రజలను ఇంటింటికీ చేరుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రచారంలో హరిశ్చంద్ర నాయక్ స్థానికులను ప్రత్యక్షంగా కలుసుకుని, వారి సమస్యలు, అభివృద్ధి అవసరాలను తెలుసుకున్నారు. పల్లెల అభివృద్ధి, పారిశుద్ధ్యం, రహదారుల మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల్లో తనకు వస్తున్న స్పందన ఉత్సాహాన్నిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని ప్రజలను ఉద్దేశిస్తూ కూటమి సంకల్పం అభివృద్ధి. ఫుట్‌బాల్ గుర్తుపై ఓటేసి బాణావత్ హరిశ్చంద్ర నాయక్‌ను ఘన విజయంతో గెలిపించండి" అని విజ్ఞప్తి చేశారు.కూటమి ప్రచారంలో ఫుట్‌బాల్ గుర్తుకు ప్రజల్లో మంచి ఆదరణ కనిపించడంతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నెలకొంది.

# బీసీల అనైక్యతే బీసీలకు శాపం..



నిజం న్యూస్ డిసెంబర్ 06(వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)బీసీల అనైక్యతే బీసీలకు శాపమని బీసీల సమస్యల సాధనకై బీసీలంతా కలిసి పోరాడాలని బీసీ జేఏసీ నాయకులు కొవ్వూరు నాగేశ్వరరావు వర్దబోయిన బాబు కోరారు..బీసీ రిజర్వేషన్లు అమలు చేయలేదని మనస్తాపం తో ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరాచారి ఫొటోకు శనివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆశపెట్టి ఉన్న రిజర్వేషన్లు ను పదిహేడు శాతానికి కుదించాడని బీసీలలో అనైక్యత కారణంగానే రాజకీయ పార్టీలు నాయకులు బీసీలను మోసం చేస్తున్నారని వారు తెలిపారు.. రాష్ట్ర జనాభాలో అరవై శాతం ఉన్న బీసీలను వివిధ ప్రలోభాలకు గురిచేసి బీసీలను అనగతొక్కుతున్నారని వారు అన్నారు.. రాబోయే కాలంలో బీసీలంతా ఏకమై రాజ్యాధికారాన్ని సాధించే దిశగా ఎస్సీ ఎస్టీ వర్గాలను కలుపుకుని పోరాడాలని వారు కోరారు..యువకులు ఆవేశాలకు లోనై ఆత్మహత్య లు చేసుకోవద్దని సంయమనంతో సమస్యల సాధనకై పోరాడాలని వారు కోరారు...ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరాచారి ఆత్మకు ప్రశాంతత చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ముదిగొండ నాగేశ్వరరావు మోరెబోయిన కృష్ణ దేసిన్ని గణేష్ కంభంపాటి రంగారావు లేళ్ల నర్సింహారావు ఎస్సీ సంఘ్ నాయకులు కోవెల రామారావు ఇటికాల రాజు మరియు వాజినేపల్లి ధరగయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తూతక్క లింగన్నపేటపై యువశక్తి దూకుడు- సర్పంచ్ పోటీలో గుగులోత్ ప్రవీణ్



నిజం న్యూస్ డిసెంబర్ 06(వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ఏన్కూర్ తూతక్క లింగన్నపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి యువ నాయకుడు గుగులోత్ ప్రవీణ్ అధికారికంగా బరిలోకి దిగారు. గ్రామ అభివృద్ధి పట్ల కట్టుబాటుతో, పంచాయతీ రాజకీయాల్లో సంక్లిష్ట మార్పులకు దారితీసే నాయకుడిగా ప్రవీణ్ పేరు నిలుస్తోంది.గ్రామ ప్రజల ఆదరణతో, పెద్దలు%-%యువత ఆశీస్సులతో ప్రవీణ్ నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్యం, వెలుగు వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధిలో భాగస్వామి కావాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నానని చెప్పారు."గ్రామం కోసం పనితీరు చూపగల నాయకుడే కావాలి%"% వాగ్దానాలు కాదు, కర్తవ్యమే ముఖ్యం" అనే నినాదంతో ప్రజల్లో నూతన ఉత్సాహం నింపుతున్న ప్రవీణ్, గ్రామ అభివృద్ధికి తన సేవలను అంకితం చేయాలని సంకల్పించారు.నామినేషన్ సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు. గ్రామం కోసం సత్సంకల్పంతో, స్వచ్ఛమైన రాజకీయాలతో ముందుకు సాగుతున్న గుగులోత్ ప్రవీణ్‌కు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది.తూతక్క లింగన్నపేటలో రాబోయే సర్పంచ్ ఎన్నికలు హోరాహోరీగా మారనున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల

**- పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06 ( నిజం చెపుతాం)గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రెండో విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మీ సమక్షంలో శనివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 95 గ్రామ పంచాయతీల సర్పంచ్, 900వార్డుల స్థానాలకు, 904 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీపీఓ సుధాకర్ రెడ్డి, డీఈఓ గోవిందరాజులు, డీపీఆర్ ఓ రషీద్ పాల్గొన్నారు.

# హెూంగార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖలో అంతర్భాగమే వారి సంక్షేమానికి కృషి. జిల్లా ఎస్పీ వినీత్




నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 63వ హెూం గార్డుల (ఆవిర్భావ దినోత్సవం) రైజింగ్ డే ను శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజా భద్రత, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ వంటి కీలక రంగాల్లో హెూం గార్డులు పోలీస్ శాఖలో అంతర్భాగంగా కలిపి పనిచేస్తూ, నిష్ఠ, నిబద్ధతతో సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. నేరాల నివారణలో, కమ్యూనిటీ పోలీసింగ్‌లో, అత్యవసర సేవల్లో హెూం గార్డుల పాత్ర అపారమైందన్నారు. హెూం గార్డు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే యాక్సిస్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకుల ద్వారా ₹30 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుందని, ఔట్ పేషెంట్ చికిత్సకు ₹10,000 సహాయం, సహజ మరణం / ప్రమాద మరణాలకు
యాక్సిస్ బ్యాంక్ ద్వారా 5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు.హెూంగార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖలు అంతర్భాగంగా పనిచేస్తుందనిఅన్నారు.హెూం గార్డుల ఆరోగ్యం, ఫిట్నెస్, టీమ్ స్పిరిట్ పెంపునకుగాను వాలీబాల్, కబడ్డీ, 100 మీటర్ల రన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించామని, క్రీడ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పోలీసు శాఖలో బాగా పని చేసిన హెూం గార్డులకు ఎస్పీ మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య,హెూం గార్డ్స్ ఇన్చార్జ్ ఎస్సై మద్దయ్య, ఆర్ఎస్ఐ శ్వేత, జిల్లాలోని హెూం గార్డులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పై అవగాహన

**- నాగారం ఎస్సై చిరంజీవి**



నాగారం డిసెంబర్.06. నిజం చెపుతాంనాగారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పసునూరు,డి-కొత్తపల్లి వర్ధమానుకోట, పేరబోయినగూడెం గ్రామాలలో నాగారం ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో ఎన్నికల ఎస్సై నియమావళి అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేసి ప్రజలకు ఎన్నికల నియమాలు పట్ల,ఓటు ఆవశ్యకత పట్ల,ఎన్నికల ప్రక్రియ పట్ల,అవగాహన కల్పించడం జరిగినది.గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలవేళ ఎవరు గొడవలు పెట్టుకోవద్దని నాగారం ఎస్సై కోరారు

# ఈటూరు ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా

**- సర్పంచ్ అభ్యర్థి వంగూరి దామోదర్**

నాగారం డిసెంబర్ 06. నిజం చెపుతాం సేవ కోసం వచ్చాను.. పదవి కోసం కాదు.. అందరి మధ్య నేనున్నా సేవకుడిగా పని చేస్తా అని వంగూరి దామోదర్ అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటింటిని సందర్శిస్తూ ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దామోదర్. ఆరోగ్యం, వ్యవసాయం,సాగునీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజీ, యువత అభివృద్ధి వంటి ముఖ్య అంశాలపై ప్రజలు వ్యక్తపరిచిన ముఖ్య అంశాలపై ప్రజలు వ్యక్తపరిచిన కష్టాలను వింటున్నాడు, గత కొన్ని ఏళ్లలో గ్రామంలో ఎదుర్కొన్న లోపాలను పరిశీలించి రాజకీయ భేదాభిప్రాయాలు ప్రక్కన పెట్టి అందరి అభిప్రాయాలతో కార్యచరణ ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అంటే అధికారం కాదు.. బాధ్యత గ్రామంలో చివరి వ్యక్తి సమస్య పరిష్కారమయ్యే వరకు తల వంచి సేవ చేయాలి. మీతో కలిసి నడిచే సేవకుడిగా పని చేస్తా అని వంగూరి దామోదర్ స్పష్టం చేశారు. గ్రామంలో యువతలో ఉద్యోగ అవగాహన, సంక్షేమ పథకాల చేరువ, మహిళ సంఘాల బలపరిచే కార్యక్రమాలు, పాఠశాల అభివృద్ధి, శానిటేషన్ మెరుగుదలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు



# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఘనంగా నివాళు లర్పించిన ఎమ్మార్పీఎస్ అఖిలపక్ష నాయకులు



నేరేడుచర్ల, డిసెంబర్ 6/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం పెంచలదిన్నె గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశానికి సరిపోయేలా గొప్ప రాజ్యాంగాన్ని రహించారని ఇందులో పాదమిక హక్కుల రిజర్వేషన్లను మహిళా హక్కుల మరియు సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న ఢిల్లీలో విడిచారు ఈరోజు మహానుయుని మహా పరి నిర్వాణ దినం గా జరుపుకుంటారని 1990లో భారత ప్రభుత్వం ఆయనకు మరణాంతరం అత్యంత పురస్కారమై భారతరత్న ప్రకటించిందని అంబేద్కర్ కేవలం దళితులకు నాయకుడు కాదు ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మేధావని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ పంచాయతీ కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాసరావు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యడవల్లి అరుణ్ ఉట్కూరు సైదులు అల్వాల శ్రీధర్ పెరువు నాగరాజు కట్టా రామారావు మాధవరావు ఆర్కే ఉపేందర్ భుజంగరావు అజయ్ శ్రవణ్ వెంకటకృష్ణ గోపి సైదులు వీళ్ళందరూ పాల్గొన్నారు

# ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి మహెూత్సవ కార్యక్రమం





**- నేరేడుచర్ల అయ్యప్ప స్వామి ఆలయంలో**

నేరేడుచర్ల డిసెంబర్ 6/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల అయ్యప్ప స్వామి ఆలయంలోగత 45 రోజులుగా అయ్యప్ప స్వామి మాలాధారణం ధరించి అయ్యప్ప భక్తులు శబరిమలై బయలుదేరి వెళుతున్న సందర్భంగా ఇరుముడి మహెూత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి చిట్యాల శ్రీను, ఐల శీను, వేణు గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి బస్సులో తీర్థయాత్రలతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి




నేరేడుచర్ల, డిసెంబర్ 6/నిజం చెపుతాం న్యూస్:లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ కీత కనకయ్య అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం, విద్య హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహెూన్నత నాయకుడని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి భారతీయుడు అనుసరించాల్సిన దివ్యదీపమని, వారి ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, పూర్వ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు,సీనియర్ సభ్యులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి, గుండా సత్యనారాయణ, కొనతం ఆదిరెడ్డి, లాయర్ విశ్వనాథ్, చిలక రాజుశ్రీను,, బసవ కోటేశ్వరరావు, మూలగుడ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వికాసాన్ని ప్రేరేపించే క్రీడా వార్షికోత్సవం



హుజూర్ నగర్ డిసెంబర్ 6 నిజం చెపుతాం న్యూస్ పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో గత పది రోజులుగా క్రీడా వార్షికోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాపోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనేక మంది విద్యార్థులు పోటీలలో విజయం సాధించి బహుమతులు అందుకున్నారు.శనివారం జరిగిన ఈ ప్రధాన కార్యక్రమానికి పాఠశాల సీఈవో చంద్రశేఖర్ డీపీ గారు, స్పెషల్ ఆఫీసర్ డీసీ ప్రకాష్ గారు, ప్రిన్సిపల్ మురుగన్ పిల్లాయహాజరై విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ క్రీడలు చదువుతో పాటు శారీరక దృఢత్వం మరియు మొత్తం వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి గారు, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ తన్నీరు మల్లికార్జున్ గారు విచ్చేశారు. ముఖ్య అతిథి శ్రీనివాస్ రెడ్డి క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొని విద్యార్థులను ప్రోత్సహించారు.అలాగే తన్నీరు మల్లికార్జున్ రావు విద్యతో పాటు క్రీడల్లో కూడా పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు విజేతలకు ముఖ్య అతిథులు మరియు పాఠశాల యాజమాన్యం చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# వర్ధమానుకోట గ్రామంలో పోలీస్ కవాతు

**- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ, ప్రజల భద్రత లో భాగంగా చర్యలు**



నాగారం డిసెంబర్ 06.నిజం చెపుతాంఎన్నికల నియమావళి అమలు సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు అన్నారు, నాగారం సర్కిల్ పోలీసుల అధ్వర్యంలో నాగారం మండలం వర్ధమానుకోట గ్రామములో పోలీస్ కవాతు, మార్చిఫాస్ట్ నిర్వహించడం జరిగినది, మొదటి విడత ఎన్నికలు జరగనున్న గ్రామాల్లో ప్రజల భద్రతలో భాగంగా శనివారం పోలీసు కవాతు నిర్వహించడం జరిగింని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు కవాతు నిర్వహించామని, పౌరులు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడం కోసం పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు కూడా గొడవలు తగాదాలు పెట్టుకోవద్దని ఒకరిపై ఒకరు దాడులు చేసుకోకూడదని హెచ్చరించారు. విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని డీజేలు బాణాసంచా ఉపయోగించకూడదని కోరారు. ఎన్నికల రోజున ఓటర్లు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి, పోలింగ్ కేంద్రాల వద్ద వరుసలో నిలబడాలి, ఉద్దేశ్యపూర్వకంగా ఎవ్వరినీ కూడా కించపరచడం చేయవద్దు, పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం నిర్వహించవద్దు అని కోరారు.కార్యక్రమంలో సర్కిల్ ఎస్సైలు చిరంజీవి, సైదులు, వెంకట్ రెడ్డి, నాగారం సర్కిల్ సిబ్బంది ఉన్నారు

# కోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మి శారద.**

కోదాడ, డిసెంబర్ 06(నిజం చెపుతాం)కోదాడ కోర్టు నిర్మాణ పనులు పరిశీలించిన,వేగవంతం గా నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా జడ్జి పి. లక్ష్మి శారద గారు అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. శనివారం నాడు కోదాడ కోర్టు పరిశీలనకు వచ్చిన ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద,మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.రాధాకృష్ణ చౌహాన్ లు కోర్టు హాల్స్,సెక్షన్ల, నూతన కోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కోదాడ కోర్టులో కనీస సౌకర్యాలు లేకుండా న్యాయమూర్తులు, న్యాయవాదులు కక్షిదారుల కోసం పనిచేస్తున్నారని,ఇరుకైన గదుల్లో కోర్టుల నిర్వహణ చాలా ఇబ్బందులతో కూడుకుని వుందన్నారు.అందుకోసం నూతన భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి, తక్కువ సమయంలో బిల్డింగ్ ను అందుబాటులో కి తీసుకురావాలన్నారు,అప్పటివరకు చిన్నచిన్న రిపేర్లు చేయించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.బిల్డింగ్ నిర్మాణం కోసం జిల్లా కోర్టు వైపు నుంచి ఒక బిల్డింగ్ కమిటీ వేసి పనుల పర్యవేక్షణ చూస్తామన్నారు.పి.పి.లకు ఒక రూమ్,కక్షిదారులు నిలబడేందుకు నీడ కోసం ఒక షెడ్ కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు. కోదాడ కు జిల్లా అదనపు న్యాయస్థానం ఇవ్వాలని,మోతె మండలంను కోదాడ జురిడీక్షన్ లో కలపాలని,4 కోర్టులకు సరిపడా స్టాఫ్ ను కేటాయించాలని బార్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కోదాడ బార్ అసోసియేషన్



అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి ఎం.రాధాకృష్ణ చౌహాన్, సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్,జూనియర్ సివిల్ జడ్జి లు కె.భవ్య,%ఎం% ఉమర్,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు,హుస్సేన్, నవీన్,చలం,ధనలక్ష్మి, రమేష్, సీనియర్ న్యాయవాదులు వై.సుధాకర్ రెడ్డి,మేకల వెంకటరావు, దేవబత్తిని నాగార్జున రావు,పాలేటి నాగేశ్వరరావు, గట్ల నర్సింహారావు, కొండల్ రెడ్డి,ఈదుల కృష్ణయ్య, సాధు శరత్ బాబు,వి రంగారావు, నాళం రాజయ్య,%ఖుస్త్రజూ% సంపేట సుధాకర్,రహీం, రామిరెడ్డి, ఏ.పి.పి.లు గౌస్ పాషా,కారింగుల కళ్యాణి, ఆర్ అండ్ అధికారులు పవన్,సత్యనారాయణ, కాంట్రాక్టర్ వెంకటేశ్వరరావు,రాజు,పాషా,సంతోష్,రవీందర్ కోర్టు సూపరిండెండ్స్ సంజయ్, %ఎష్ట్ర%.సౌమ్య,కె.రజని, సోహెల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి





హుజూర్ నగర్ డిసెంబర్ 6 చెపుతాం న్యూస్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, హుజూర్నగర్ తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ సాధన కమిటీ అధ్యక్షులు కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మౌనం పాటించి జోహార్లు తెలియజేసి ఘనంగా నిర్వహించారు!! అధ్యక్షులు కోలపూడి యోహాన్ మాట్లాడుతూ, అంబేద్కర్ కుల వ్యవస్థను, అంటరానితనాన్ని, అహింసను, అసమానతను, పారద్రోలి ప్రతి ఒక్కరూ చదువుకొని పరిపాలించే హక్కులను, రాజ్యాంగంలో పొందుపరిచారని, దళిత గిరిజన బహుజన మైనార్టీ ప్రతి పౌరుడు ఓటు వేసే విధంగా, ప్రజా పాలనలో ప్రజా పాలన పోటీలో అన్ని వర్గాలతో సమాన హక్కులను కల్పించాడని, మహిళలను సైతం సమాజంలో గౌరవించే విధంగా, రాజ్యాంగంలో పొందుపరిచారని, తన తుది శ్వాస వరకు అణగారిన ప్రజల హక్కుల కొరకు పోరాడి వీరమరణం చెందాడని, ఆ మహానుభావుడి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని మాట్లాడారు,!!బి మాల మహానాడు రాష్ట్ర నాయకులు కోలపుడి దయాకర్, సీఎస్ఐ చర్చి పాస్టర్ సర్జన్, అంగన్వాడి టీచర్ రేణుక, తిలక్నగర్ పెద్ద మాలలు, కుడు తొట్టి ఇర్మియ, కోల్లపూడి ఏసురత్నం, మామిడి ఇమ్మానుయేలు, కమిటీ సభ్యులు కోలపుడి డేవిడ్, మాద ఏసు, మామిడి వసంత్, కోలపుడి కాంతయ్య, జాన్ వెస్లీ, దగ్గుపాటి సతీష్, వనపట్ల బాలస్వామి, శివనేని అబ్రహం, కుడితిట్టి సుధీర్, మామిడి ఇశ్రాయేలు, మామిడి కోటేశ్వరరావు, చింతమల్ల ప్రసాద్, కోలపూడి సతీష్ఇంకా చాలామంది మహిళలు యువకులు 100కు పైగా పాల్గొన్నారు

# అవకాశం ఇస్తే అంబులెన్స్ సర్వీస్ ఏర్పాటు చేస్తా

**- బిక్కి రాణమ్మ శ్రీను**

నాగారం డిసెంబర్ 06.నిజం చెపుతాంస్థానిక ఎన్నికల్లో అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామానికి అంబులెన్స్ సర్వీస్ ఏర్పాటు చేస్తానాని పసునూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బిక్కి రాణమ్మ శ్రీను అన్నారు. గ్రామంలో నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందజేస్తారని అన్నారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తుంగతుర్తి నాగారం రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తానని గ్రామంలో



డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని అన్నారు. నిరుద్యోగుల ఉపాధి కోసం ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తానని అన్నారు

# జాతిపిత అంబేద్కర్ 69వ వర్ధంతి

ఇచ్చోడ డిసెంబర్ 06 (నిజం చెపుతాం) మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్. అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా శనివారం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనెల లక్ష్మణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న గ్రహీత తొలి న్యాయశాఖ పేదల పీడిత ప్రజల మహెూన్నతుడు అంబేద్కర్ అని ఆయన అన్నారు .కార్యక్రమంలో సుభాష్ శ్రీకాంత్ ,లక్ష్మణ్, తుడుం దెబ్బ నియోజకవర్గం అధ్యక్షులు అత్ర మహేందర్, లక్ష్మణ్, కొత్తూరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# హాలీవుడ్ హెూమ్ ఫర్నీచర్ షాప్ ను ప్రారంభోత్సవం చేసిన ఆరెకపూడి గాంధీ.

ఎశేరిలింగంపల్లి, డిసెంబర్ 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం, హఫీజ్ పేట్ రైల్వేస్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన హాలీవుడ్ హెూమ్ ఫర్నీచర్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందరరేగా హాలీవుడ్ హెూమ్ ఫర్నిచర్ యాజమాన్యం వారైన మొహమ్మద్ బిలాల్ ఎమ్ఎల్ఏ ఆరెకపూడి గాంధీని గౌరవప్రదంగా స్వాగతిస్తూ, శాలువాలతో సత్కరించారు. ఈ సందరరేగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ఈ ప్రాంత వాసులకు అందుబాటులో హాలీవుడ్ హెూమ్ ఫర్నిచర్ ని ఏర్పాటు చేసినందుకు మొహమ్మద్ బిలాల్ ను వారి మిత్రులను



అభినందించారు. కస్టమర్ల నమ్మకాన్ని పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

# ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి

**- శైలజ - జనార్ధన్**

జన్నారం,డిసెంబర్ 06,(నిజం చెపుతాం న్యూస్)మండల కేంద్రంలోని పొనకల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారుడు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరుపేద కుటుంబానికి చెందినటువంటి సోదరుడు తెలంగాణ ఉద్యమ ఉద్యమకారుడు సులువ జనార్ధన్ సతీమణి శైలజ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు మూడో నెంబర్ బ్యాడ్ గుర్తు పైన ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. పోనకల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ గా పోటీ చేస్తే జీర్ణించుకోలేక గతంలో మా పార్టీ నుండి బయటకు వెళ్లిపోయినటువంటి వ్యక్తులు ప్రలోభాగం గురిచేస్తూ పట్టణ ప్రజలను ప్రలోభాలకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తున్నారు. పేద ప్రజలు సర్పంచ్ అభ్యర్థిగా గ్రామపంచాయతీలో ఉండడానికి అవకాశం ఇవ్వాలి. పట్టణంలో అభివృద్ధి అనేది ఎలా ఉ ంటుందో తెలుసు ప్రతి ఒక్కరికి.వారి యొక్క మనవి ప్రజాస్వామ్యాన్ని బతికించుకుందాం పేద ప్రజలు కూడా నాయకులు అభివృద్ధి చేస్తారని ఒక గొప్ప సంకల్పాన్ని పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం. మేజర్ గ్రామపంచాయతీలో నిరుపేద అభ్యర్థిని గెలిపించే సర్పంచ్ గా ఎన్నుకోవాలని మనవి చేస్తున్నాను. ఇది ఓట్ల పండుగ కాదు డాక్టర్ బాబాసాహెబ్



అంబేద్కర్ ఒక మాట చెప్పారు ఓటును వాడుకుని రాజులవుతారు మరి ఓటును అమ్ముకొని బానిసలు అవుతారని మీరే ఆలోచించుకోండి అని ఆయన తెలిపారు. ఓటు హక్కును ఉపయోగించుకొని నిరుపేద అభ్యర్థిని గెలిపించకుందాం.గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జనార్ధన్ శైలజ.అనంతరం మహేంద్ర కుల సంఘ ఆధ్వర్యంలో చిన్నపాటి సమావేశం ఏర్పాటు చేశారు.ఆ సమావేశంలో కుల సంఘం సభ్యులందరూ ఐక్యమత్యంతో సినిమా జనార్ధన్ శైలజ లను భారీ మెజారిటీతో గెలిపించడానికి మహేంద్ర సంఘం సభ్యులు బ్యాడ్ గుర్తుకు ఓటు వేయడానికి ముందుకు రావాలని బీసీ సభ్యులందరూ ఐక్యమతతో ఉండాలని జనార్ధన్ శైలజ తెలియజేశారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన జాన్సన్ నాయక్

జన్నారం,డిసెంబర్ 06,(నిజం చెపుతాం న్యూస్)అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహానుభావులు.ఆయన చూపిన మార్గం పేదలు,బడుగు-బలహీన వర్గాలకు వెలుగునిచ్చింది.వారి ఆశయాలకు సాధనకు మనమందరం పునరంకితమవుదామని.అంబేద్కర్ ఆశయాలే ప్రజాస్వామ్య బలానికి పునాదులని అన్నారు.తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోవడానికి రాజ్యాంగం లోని బాబాసాహెబ్ చొరవతో ఏర్పాటు చేసిన ఆర్టికల్ 3 ఎంతగానో దోహద పడిందని అణగారిని వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ గారు చూపిన బాటలోనే కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదిన్నరెళ్ళ బీఆర్ఎస్ పాలన



కొనసాగిందని.హైదరాబాద్ నగరం నడిబొడ్డున 125 ఫిట్ల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడమే కాకుండా నూతన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ గారి పేరు పెట్టి కెసిఆర్ అంబేద్కర్ గారికి సమున్నత గౌరవం కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి






హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్6,(నిజం చెపుతాం) విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ముందుకు సాగాలని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు లు అన్నారు. శనివారం పట్టణంలోని పెరల్ ఇనిసేటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో క్రీడా దినోత్సవం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ క్రీడలు శారీరక ద ృఢత్వం,వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయని పేర్కొన్నారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. సాంస్క ృతిక కార్య క్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో



పాఠశాల సీఈఓ చంద్రశేఖర్, స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాష్, ప్రిన్సి పాల్ మురుగన్ పిళ్లై, ఉపాధ్యాయులు వందన, ఝాన్సీ, హైమావతి, సంధ్య,శ్రావణి,అనూష,తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చందానగర్ లో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి..

**-నివాళులు అర్పించిన రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అయాజ్ అహ్మద్ ఖాన్..**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - అంబేద్కర్ ఆశయ సాధనకు క ృషి ప్రతీ ఒక్కరూ క ృషి చేయాలని రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అయాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. శనివారం చందానగర్ మున్సిపల్ సర్కిల్ ఆఫీస్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వర్ధంతి సందరరేగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. సర్వ మత సమ్మేళనానికి, పౌరుల హక్కులు, సమానత్వం కోసం క ృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత చూపిన బాటలో యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ మహిళా బ్లాక్ ప్రెసిడెంట్ పుట్టల శాంత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ .సుధాకర్, తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండి రామక ృష గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేట్ డివిజన్‌లో అంబేద్కర్ వర్ధంతి

అంబర్పేట్: డిసెంబర్06( నిజం చెబుతాం )అంబర్‌పేట్ డివిజన్ బాపూనగర్ ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతి సందరరేగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందరరేగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పి, న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, భారతరత్న అవార్డు గ్రహీత అయిన డా. బాబాసాహెబ్ అంబేద్కర్ (1891 ఏప్రిల్ 14 %--% 1956 డిసెంబర్ 6) గారి సేవలను స్మరించుకున్నారు.అంటరానితనం నిర్మూలన, కుల వివక్ష వ్యతిరేక పోరులో అంబేద్కర్ గారి క ృషి అపారమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, మల్లేష్ యాదవ్, చలం, కన్నం జాకీ బాబు, మహేష్ ముదిరాజ్, రమేష్, శ్రీనివాస్ గుప్తా, తిరుపతి, శ్రవణ్, వెంకటేష్, శ్రీకాంత్, నరేందర్ ముదిరాజ్, సంతోష్ చారి, మహిళా నాయకులు విజయనాయక్, అన్నపూర తదితరులు పాల్గొన్నారు.



# అయ్యయ్యో ఘోరం.. మీడియాకు సమాచారం ఇవ్వరా?

**- జాబితా తేరువరు .. అభ్యర్థుల సంఖ్య చెప్పరు..**
**- సర్పంచ్ ఎన్నికల నామినేషన్ విషయంలో ఎందుకింత రహస్యం..?**
**- మండలంలో మీడియాకు అందని ఎన్నికల సమాచారం..**
**- మాడ్గులలో నామినేషన్ స్వీకరణ అధికారుల ఇష్టారాజ్యం..**
**- నర్సంపల్లి ఎన్నిక వాయిదా పడ్డ సమాచారం ఇవ్వని వైనం...**
**- ఇది ఎన్నికల కమిషన్ నిర్లక్ష్యమా..**
**- జిల్లా కలెక్టర్ గారు జర స్పందించండి..**



మాడ్గుల డిసెంబర్ 06( నిజం చెపుతాం ):పంచాయతీ ఎన్నికల వేల గ్రామీణ ప్రాంతాలలో పండుగ వాతావరణం నెలకొన్నది.ఎన్నికలు ఎలా జరుగుతున్నాయి.. ఈ గ్రామల లో ఎవరు పోటీ చేస్తున్నారు.. ఏ పార్టీ నుంచి ఎవరు రంగంలో ఉన్నారు.. ఇవన్నీ జనాలకు ఎంతో ఆసక్తికరమైన విషయాలు.. రాజకీయాలపై ప్రతి ఒక్కరికి ఆసక్తి ఉంటుంది.. సర్పంచ్ ఎన్నికలు అయితే గ్రామీణ ప్రాంతాలలో కూడా ఆసక్తి కనబడుతుంది.. అయితే నామినేషన్ల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి అభ్యర్థుల గెలుపు దాకా వీటన్నిటిని బాధ్యతగా జనంలోకి తీసుకెళ్లే పాత్ర మీడియా పోషిస్తుంది.కానీ మీడియాకు ఎప్పటికప్పుడు తాజా విషయాలను అందించవలసిన అధికారులు పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఎన్నికల సమాచారం విషయంలో మీడియాను పూర్తిగా దూరం పెట్టారు.. ఎందుకు వివక్ష.. మీడియాపై ఏమిటి కక్ష.. అనే ప్రశ్న ఇటు మీడియా ప్రతినిధుల నుంచి, ఆటు జనం నుంచి ఎదురవుతుంది.. ఒక్కసారి ఇక్కడి అధికారుల తీరును పరిశీలిస్తే..

## ఎక్కడ సమాచారం..?

ఈనెల 03వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.. శుక్రవారం నాటికి ఈ ప్రక్రియ పూర్తయింది.. కానీ ఇప్పటిదాకా 34 గ్రామపంచాయతీలలో ఎన్ని నామినేషన్లు దాఖలయ్యాయి..? ఎలాంటి ఏ సమాచారం కూడా మీడియాకు అందలేదు.. శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. ఎంతమంది అభ్యర్థులు బరిలో ఉన్నారు అన్న సమాచారం మీడియాతో ఇవ్వాల్సి ఉంది. కానీ మీడియాకు కూడా దీనికి సంబంధించిన సమాచారం అంద లేదు.మరి అధికారులు ఏం చేస్తున్నట్లు..? క్లస్టర్ల వారీగా నామినేషన్లు స్వీకరించేందుకు రెండు మూడు గ్రామాలకు ఒకటి చొప్పున నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగానే స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి ఎందుకు సంబంధించిన సమాచారం రావట్లేదు.. కానీ ఈ సమాచారాన్ని మీడియాకు అందించడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రతి సమాచారాన్ని ప్రతి సమాచారాన్ని ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారు.. దీనికి కారణం ఏమిటి అన్నదే ప్రస్తుతం అధికారుల ముందున్న ప్రశ్న..? మీడియాకు ఎన్నికల సమాచారం ఎప్పటికప్పుడు ఇవ్వాల్సి ఉన్న అధికారులు ఎందుకింత నిర్లక్ష్యం చేస్తున్నారు అనే దానిపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. శుక్రవారం నామినేషన్ల చివరి రోజు కూడా రాత్రి పొద్దుపోయేదాకా నామినేషన్లను స్వీకరించారు. అయితే కనీసం సాయంత్రం ఏడు గంటల వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించారో సంబంధిత అధికారులు చెప్పలేకపోయారు. అధికారులు మీడియాకు బాధ్యతగా సమాచారం అందించాలన్న నిబంధనను ఉల్లంఘించారు.ఇప్పటివరకు ఏ రోజు అధికారులు సరైన పద్ధతిలో మీడియాకు సమాచారం చేరవేయలేదు.ఈ వ్యవహార శైలిపై మీడియాతో పాటు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మొదటినుంచి అధికారుల చులకనే..

ఈ మధ్యకాలంలో ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా, యూట్యూబ్ వంటివి విపరీతంగా విస్తరించాయి.అందరికీ ఫోన్ల ద్వారా సమాచారం కుదరదు కాబట్టి చాలామంది తమ తమ కార్యాలయాల ద్వారా గ్రూప్ ను ఏర్పాటు చేసి దాని ద్వారా మీడియాకు సమాచారం చేరవేస్తారు.కానీ ఎన్నికల కమిషన్ ద్వారా మాత్రం ఇప్పటివరకు అధికారులు సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సమాచారాన్ని ఇవ్వకుండా రహస్యంగా ఉంచడంలో దీని వెనక ప్రత్యేక మతలబు ఏమైనా ఉందా.. అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మీడియా ప్రజలకు అందుబాటులో ఉండి విలువైన సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తుంది.కానీ మీడియాకు సమాచారం ఇవ్వాల్సిన అధికారులే ఇలా నిర్లక్ష్యం చేస్తే సమాచారం ఎక్కడి నుంచి వస్తుంది.. మీడియా పట్ల మొదటి నుంచి సంబంధిత అధికారులు ఇలాగే వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించకుంటే మీడియా స్వయంగా రంగంలోకి దిగి లోలోపల వ్యవహారాలను కూడా వెలుగులోకి తేవాల్సి వస్తుంది.. అధికారులూ.. ఆలోచించండి..

## మండల ఎన్నికల సహాయ అధికారి వివరణ..

సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నాటి నుండి ఎలాంటి గోప్యత పాటించకుండా ప్రతిరోజు స్వీకరించిన నామినేషన్లను ఆన్లైన్లో నమోదు చేయడం వలన మీడియాకు ఆలస్యంగా ప్రతిరోజు సమాచారం అందజేశానని మండల సహాయ ఎన్నికల అధికారి జి విజయలక్ష్మి చెప్పారు.

# జి పుల్లారెడ్డి కళాశాలలో ఫార్మసీరంగం పరిశోధనల్లో వినూత్న ఆవిష్కరణలు - సదస్సు.




గండిపేట్, డిసెంబర్ 6 (నిజం చెపుతాం): ఫార్మసీరంగంలో పరిశోధనలకు, ఆవిష్కరణలకు హైదరాబాద్ కేంద్రంగా మారబోతుందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలక ృషా రెడ్డి అన్నారు. ఫార్మసీ రంగం పరిశోధనల్లో వినూత్న ఆవిష్కరణలు అనే అంశంపై శనివారం మెహిదీపట్నం లోని జి. పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాలలో జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ కళాశాల చైర్మన్ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలక ృష రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. యూనివర్సిటిలు, సిలబస్ లో తగిన మర్పులు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. సదస్సులో విశిష్ట అతిథి సైంటిఫిక్ ఆఫెసర్ డాక్టర్ క ృష దేవరకొండ మాట్లాడుతూ ఫార్మసీరంగంలో విద్యార్థులకు మంచి అవకాశాలు ఉంటాయని ప్రపంచంలో ప్రస్తుతం వేగవంతంగా ఫార్మసీరంగం అభివ ృద్ధి చెందుతుందని తెలిపారు. గొప్ప ఔషధాలు ఆవిష్కరణలు, ఔషధ పరిశోధనలో జాతీయంగా అంతర్జాతీయంగా జరుగుతున్న విశేష అభివ ృద్ధిని సవివరంగా విద్యార్థులకు ఉపదేశించారు. ఈ సదస్సులో గౌరవ అతిథులు అజిత్ నాయర్, లోటస్ ఫార్మాసిటికల్ లిమిటెడ్ డైరెక్టర్ వివేక్ ఎంకే దుబే మాట్లాడుతూ ఫార్మసీ ఇండస్ట్రీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సుంచించారు. వివిధ కళాశాలలో నుంచి వచ్చిన 2 వందల మంది విద్యార్థులు పరిశోధనా పత్రలు ప్రదర్శించిన ఉత్తమ విద్యార్థులకు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మాధవరెడ్డి, ఉపాధ్యాయులు, వివిధి కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి ఉత్సవాలు






గండిపేట్, డిసెంబర్ 06 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఉత్సాహాలు నిర్వహించడం జరిగింది. హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ ఆల్వాల ఇంద్రసేనారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వ్రూర చందర్రావులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఎంతో సేవ చేశారని అంతేకాకుండా భారత రాజ్యాంగాన్ని కూడా నిర్మించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డి శ్రీకాంత్ రావు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రజనీకాంత్, ఉదయ్ కుమార్, ఆకుల గోవర్ధన్ రావు, పాండు, జేన్న సుధాకర్, శ్రీకాంత్, నితీష్ రెడ్డి, వ్యాస్ గోపి ఆనంద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సరళ, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కాగా లంగర్ హౌస్ డివిజన్ లోని షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని హరిదాసు పుర ప్రశాంత్ నగర్ ఎం సి హెచ్ గ్రౌండ్ , బాపూఘాట్ రోడ్లో ఉన్న విగ్రహాల వద్ద ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి ఎస్ సొసైటీ నూతన అధ్యక్షులు అధ్యక్షులు డి. రాజేశ్వర్, సెక్రటరీ బి. బాలక్దాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మహేష్, వైస్ ప్రెసిడెంట్ పూర చందర్, ఆర్గనైజర్ డి. శ్రీకాంత్ రావు, ఎల్లమయ్య, శ్రీరామ్, జ్ఞానేశ్వర్, వినోద్, ఉమాపతి, దేవరాజ్, రాజేష్, ఆనంద్, రజనీకాంత్, మాతంగి రమేష్, దర్శన్, రాజు, నరేందర్, సొసైటీ మెంబర్లు పాల్గొన్నారు.

## నిలిఫర్ ఆసుపత్రి లో...

ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిలోఫర్ ఆసుపత్రిలో “ ప్రపంచ మహా గొప్ప మేధావైన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంవోతో పాటు వైద్యులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కీబీశే: మాజీ సర్పంచ్ కి నివాళు లర్పించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్



జడ్చర్ల డిసెంబర్ 6, (నిజం చెపుతాం)

మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్ , బుధవారం రోజు అకస్మాత్తుగా మరణించిన, కావేరమ్మ పేట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కీ:శే: చింతకాయల పెంటయ్య , ఇంటికి వెళ్ళి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి సతీమణి బ్రమరాంభని వారి కుమారుడు అశోక్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోకల సందీప్ గౌడ్ , గుండు శ్రీశైలం, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# అంబేద్కర్ గారి వల్లే చిన్న రాష్ట్రాలు ఏర్పాటు... మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



జడ్చర్ల డిసెంబర్ 5 (నిజం చెపుతాం) %ఎ%అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అసమానతలు లేని సమాజం కోసం వారు చేసిన పోరాటం మరువలేనిది... బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం క ృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి.మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి .. పట్టణంలో పలుచోట్ల నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి .... అంబేద్కర్ విగ్రహాలకు,చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాలాది రామ్మోహన్ మాజీ మూడా డైరెక్టర్ శ్రీకాంత్ మూడో వార్డు కౌన్సిలర్ సతీష్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ సెక్రటరీకి వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు



జడ్చర్ల డిసెంబర్ 5, (నిజం చెపుతాం) బాధేపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శికి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు యంబి బాలక ృష ఆధ్వ ర్యములో రైతులకు జరుగు తున్న అన్యాయాలపై, కాంటా దారులు లైసన్ స్డ్ హమాలీలు కుమ్మకై రైతులను చాలా ఇ బ్బందులకు గురి చేస్తున్నారు, శనివారం మా ర్కెటుకు వివిధ వాహ నాల ధ్వారా దా దా పు 25వేల బస్తాల వరి ధాన్యం వచ్చింది కానీ వారివారి అంతర్గత గొడ వల వల్ల ఆ వరి ధాన్యం బస్తా లు మార్కెట్ లో కిందకి దింప లేధు రైతులే దింపుకు న్నారు. బస్తా ఒక్కంటికి 12రూ పాయ ల38పైసలు అందుకు హమాలీ కూలీ రైతులనుండి కట్ చేయ వద్దు(2)ముందు తెలియపర్చ కుండా ఆకస్మాతుగా పనికి ఆ టాంకం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, అవసర మానుకుంటే వారి లైసన్సులు రద్దు చెయ్యాలి(3)ఎప్పుడైనా రైతు ధాన్యం వాహనంలో తెచ్చినప్పుడు కిందికి దింపక పోతే హమాలీ పైసలు రైతుల నుండి బలవంతంగా వసూలు చేయవద్దు(4)ఎట్టి పరిస్థితిలో కూడా మద్యం సేవించినవారు పనిలోకి అనుమతించ బడరు:(5) టెండరు ఫారం రాకముందే రైతుకు ధర తెలపకుండానే బ స్తాలకు నింపకూడదు (6)దడ వాయిలమాదిరిగా హమాలీల కు కూడా జమిలింగ్ పద్ధతి అవలంబింప చెయ్యాలి.బిజెపి నాయకులు ఎంబి బాలక ృష ముచ్చర్ల క ృష య్య, మురళీ క ృష , బుక్క నవీన్, అమర్ నాథ్ గౌడ్, అంజమ్మ, పిట్టల నరేష్, జగదీశ్ సమక్షంలో మార్కెట్ సెకరెట్రీ కీ వినతి పత్రం ఇవ్వ డం జరిగింది.

# చీకటి కడుపు చీల్చుకొని పుట్టిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్







తొర్రూరు టౌన్ డిసెంబర్ 06(నిజం చెప్పుతాం)మహబూబాబాద్ తొర్రూరు శనివారం హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన్న జాతియ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు ఈ సందర్భంగా డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ వెనుకబడ్డ వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిటి ఆర్థిక వేత్త. సామాజికవేత్త. ఆధునిక భారత పితామహుడు నవ బుద్ధ. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మానవ హక్కుల పరిరక్షకుడు. నిర్విరామ క ృషి నిరంతరం ఆలోచన సామాజిక స్ప ృహ కలిగిన బహుమేదాభి ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మహబూబాబాద్ జిల్లా కమిటీ జనరల్ సెక్రెటరీ గండి మురళి. కమిటీ సభ్యులు శ్రీరాం ప్రసాద్. బద్దె వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి




తొర్రూరు డిసెంబర్ 06(నిజం చెప్పుతాం) ఈరోజు తొర్రూరు మండలం గ్రామం అరిపిరాల గ్రామంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని విగ్రహ కమిటీ అధ్యక్షులు తలారి అశోక్ ఆధ్వర్యంలో ఘనముగా జరిగించుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వి. ఏ. ఓ దేవయ్య జి.పి.ఓ అచ్చయ్య అదే విధంగా స్థానికులు పాల్గొనడం జరిగింది ఈ సందరరేగా తలారి అశోక్ మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థకు రూపకల్పన చేసినటువంటి బిఆర్ అంబేద్కర్ యొక్క చిత్రపటాన్ని భారత కరెన్సీ పై ముద్రించాలని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గ్రామ అభివ ృద్ధికి తోడ్పడే వ్యక్తిని ఎన్నుకునే అవకాశం కలిగించినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుండాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయడం హర్షణీయం



తొర్రూరు డిసెంబర్ 06 (నిజం చెప్పుతాం) తొర్రూరు డివిజన్ కేంద్రం లో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు నిధులు మంజూరు చేయడం హర్షణీయమని వారు అసోసియేషన్ అధ్యక్షులు ఐలనేని ముకుందారావ్ మాజీ డిజిపి వెంకటరత్నం లు హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈరోజు మహబూబాద్ ములుగు భూపాలపల్లి జిల్లాలలో పోర్ట్ పోలియో జడ్జిగా పర్యటించిన ఈవీ వేణుగోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందరరేగా తోరూర్ పోర్టుకు నిధులు మంజూరు చేసినందుకు గాను క ృతజ్ఞత తెలియజేశారు త్వరితగతిన కోర్టు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రారంభిస్తామని సందరరేగా చెప్పారు సందరరేగా హైకోర్టు న్యాయమూర్తికి మొక్కను బహుకరించారు కార్యక్రమంలో సిద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య గ్రామ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ ధ్యేయం






**- ప్రజలకు ఏ సమస్య వచ్చినా సేవకుడిల సేవ చేస్తా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుగులోతు సరిత వినోద్ నాయక్.**

**- మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని ప్రార్థన**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6, (నిజం న్యూస్)మహబూబాబాద్ మండలం, అయోధ్య గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా శనివారం ప్రచార పర్వం నిర్వహించారు ఈ సందరరేగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సరిత వినోద్ నాయక్ మాట్లాడుతూ గతంలో మా నాన్న అయోధ్య గ్రామానికి సర్పంచ్ గా గెలిచి భజన తండా,వెంక్య తండా కు మంచినీటి బావులు తొవ్వించి ఇంట్లోకి నీళ్లు వచ్చే విధంగా పైపులైన్లు వేయించారు స్కూలు భవనాలు, గ్రామపంచాయతీ భవనము, రోడ్లు వివిధ రకాల అభివ ృద్ధి పనులు చేశారు. అయోధ్య గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుగులోతు సరిత వినోద్ నాయక్ గ్రామంలోని సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏలాంటి సమస్య లేకుండా తీరుస్తా అన్నారు ప్రజలకు స్వఛమైన మంచినీటిని వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామన్నారు . సైడ్ కాలువలు, విద్యుత్ స్తంభాలు, బతుకమ్మ ఘాట్ ,అంబేద్కర్ కమిటీ హాల్, ఇంటి నెంబర్ లేని ఇంటికి ఇంటి నెంబర్లు అర్హులైన వారికి పెన్షన్లు ఇప్పిస్తానని గ్రామ అభివ ృద్ధికై సేవ చేస్తానని తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న తమ ద ృష్టికి తీసుకువస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తానని తెలిపారు.ఈ సర్పంచ్ ఎన్నికల్లో గుగులోతు సరిత వినోద్ నాయక్ కు మీ అమూల్యమైన ఓటు వేసి మమ్మల్ని గెలిపించాలని కోరారు.ఎలాంటి సమస్యలుగా ఉన్న భవిష్యత్తులో కూడా అన్ని సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోచెక్కల వేణు, మొగుళ్ళ లక్ష్మణ్, మొగుళ్ళ పెద్ద సోమయ్య, చుక్కల వీరయ్య, గుణగంటి అజయ్, వీరమల్ల రమేష్,హెచ్చు యాదగిరి, హెచ్చు కిరణ్, భూక్యా తీర్లు అంగోత్ సుమన్, అంగోత్ రంగ్య పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



ఘనంగా అంబేద్కర్ వజడ్చర్ల డిసెంబర్ 5 (నిజం చెపుతాం) బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి సామాజిక అభ్యుదయానికి క ృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా శనివారం పాత బజార్ లో ని, అలాగే బూరెడీపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి, జడ్చర్ల కావేరమ్మపేటకు వెళ్లే సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఈరోజు మనం స్వేఛగా ఉన్నామంటే భారత రాజ్యాంగం ద్వారా వారు కల్పించిన హక్కుల వల్లే మనం స్వేఛగా ఉన్నామని వారి దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గారు కోనేటి పుష్పలత నర్సింలు . కౌన్సిలర్లు కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, రమేష్ , మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నిత్యానందం , బుక్కా వెంకటేశం , గుండు వెంకటేష్ ,పీసీసీ మెంబర్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్ , ఎస్సీ సెల్ నాయకులు యాదయ్య , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మీనాజోద్దీన్ , టౌన్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి రఘు , వంశీధర్ రెడ్డి , ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ,మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ రెడ్డి , తుంగ రఘు కురుమూర్తి, సుంకసారి సంధ్య, బత్తుల బాలు ,రంగయ్య ,ఆసిఫ్ , బుచ్చి లింగం గారు, అమన్ బాబా ,అమర్,భూపాల్, శేఖర్ , పోలేపల్లి రఘు , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ర్ధంతి

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు



మ ం వ ా బ ా బ ా బ ా ద్ , 06,డిసెంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) పట్నంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరుద్ర వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమం లో భాగంగా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారిచే అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సదస్సులో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ ఎం డి షరీఫ్, ఎం వేణు మాట్లాడుతూ, విద్యార్థులకు బ్యాంకు సేవలపై సైబర్ నేరాలపై, ఆన్లైన్ బ్యాంకింగ్, డిజిటల్ బ్యాంకింగ్ మరియు వివిధ రకాల బ్యాంకు సేవలపై గురువుల పట్ల తల్లిదండ్రుల పట్ల ఏలాంటి గౌరవ మర్యాదలు ఉండాలో అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# గ్రామంలోని ప్రజలందరి నీ కలుపుకొని పనిచేస్తా






**- పార్టీలకతీతంగా కలుపుకొని అభివృద్ధి చేస్తా**

**- అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ప్రార్థన**

మహబూబాబాద్,06,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)కేసముద్రం, మండలం, తాళ్లపూసపెల్లి గ్రామ అభివ ృద్ధి కోసం పనిచేస్తానని గొడిశాల సైదులు అన్నారు మహబూబాబాద్ జిల్లాలోని తాళ్లపూస పెల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా శనివారం ప్రచారం నిర్వహించారు ఈ సందరరేగా సర్పంచ్ అభ్యర్థి గొడిశాల సైదులు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మిస్తా అన్నారు వీధి దీపాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఫీచర్లు అందజేస్తా అన్నారు. ఇల్లు లేని వారికి ఇద్దరమ్మా ఇల్లు కట్టిస్తానని తెలిపారు గ్రామంలో అంగన్వాడి కి సొంత భవనం లేకపోవడంతో ప్రజలు ఇ బ్బ ం ద ు ల ు ఎద ు ర్కొ ం ట ు న్నా ర ని అంగన్వాడి స్కూలు ఏర్పాటు చేస్తానన్నారు పూసపల్లి నుండి ఆలేరు వరకు రోడ్డు వేయిస్తానని తెలిపారు ఆరోగ్య సమస్యలు ఉంటే వేరే ప్రాంతాలకు వెళ్లకుండా ఆరోగ్య కేంద్రాన్ని ఊర్లో పెట్టిస్తానని తెలిపారు మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. పార్టీలతీతంగా ముందుకు వెళ్తానని తెలిపారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు ఎలాంటి సమస్యలున్న నేరుగా తనను కలవచ్చని తెలిపారు ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 63వ హెూంగార్డ్స్ రైసింగ్ డే





**- హెూంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో అంతర్ భాగమే.. వారి క్షేమానికి కట్టుబడి ఉన్నాం..**

**- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు క్రీడాల్లో విజేతలకు ట్రోఫీలు అందజేత..**

**జిల్లా డా.ఎస్పీ శబరీష్ ..**

మహబూబాబాద్, 06,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)63వ హెూంగార్డ్స్ రైసింగ్ డే ను పురస్కరించుకొని, జిల్లా పోలీసు కార్యాలయం నందు రైసింగ్ పరేడ్ నిర్వహించడం జరిగింది హెూంగార్డ్స్ గౌరవ వందనం స్వీకరించి, పరేడ్ ఇన్స్పెక్ట్ చేసినారు. ఈ సందర్భంగా ఎస్పీ డా.శబరీష్ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ, అంతర్గత భద్రతలో పోలీస్ శాఖకు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో 1946 డిసెంబర్ 6న స్వఛరేద ఏర్పాటైనదే హెూంగార్డ్ వ్యవస్థ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో, శాంతి%--%భద్రతల పరిరక్షణలో, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ చేస్తున్న క ృషికి అదనపు బలం అందించేందుకు స్వఛరేద సేవా భావంతో పనిచేసే, శిక్షణ పొందిన సిబ్బందే హెూంగార్డ్స్ అని, హెూంగార్డ్స్ కూడా పోలీస్ వ్యవస్థలో భాగమని, వారి సంక్షేమానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది అన్నారు హెూంగార్డ్స్ సిబ్బంది రోజువారీ వేతనాన్ని ₹921 నుండి ₹1000కి పెంచడం, పరేడ్ అలవెన్స్ను ₹100 నుండి ₹200కు పెంచడం జరిగింది. ఆరోగ్య పరిరక్షణ కోసం ఆక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సహకారంతో ₹33 లక్షల హెల్త్ కవరేజ్ అందించబడుతోంది. పోలీసు సిబ్బందితో సమానంగా రైన్ కోట్, ఉలెన్ జాకెట్ వంటి అవసరమైన సామగ్రి అందించబడం జరుగుతుంది. యాక్సిడెంటల్ భీమా ప్రయోజనాలు అందిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా సాధారణ, అసాధారణ మరణం పొందిన 23-మంది హెూంగార్డ్ కుటుంబాలకు ఒక్కొక్కరికీ ₹5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయబడం జరుగుతుంది అన్నారు. పోలీస్ సేలరీ ప్యాకేజ్‌లో భాగంగా యాక్సిడెంటల్ డెత్‌కు ₹30 లక్షలు, ఇద్దరు పిల్లల చదువుకోసం ఒక్కొక్కరికి ₹2 లక్షలు ఆర్థిక ప్రయోజనం కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పోలీస్ కానిస్టేబుళ్లకు ఏమాత్రం తీసిపోకుండా, మీకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన హెూంగార్డ్ సిబ్బందిని రివార్డ్స్ ద్వారా ప్రోత్సహించడం జరుగుతుంది అన్నారు అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో అడ్మిన్ డిఎస్పీ గంద్రతి మోహన్,టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఏ.అర్ డిఎస్పీ శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, అర్.ఐలు భాస్కర్, సోములు అనిల్, నాగేశ్వరరావు, అర్.ఎస్.ఐ శేఖర్ హెూమ్ గార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి



మహబూబాబాద్, 06,డిసెంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందరరేగా వారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుడు, ముస్లిం మైనారిటీ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు వాహెద్ బడుగు బలహీన మైనారిటీ వర్గాల ప్రజలు గర్వంతో, స్వాభిమానంతో తలలు ఎత్తుకొని రాజ్యాంగ హక్కుల నీడలో బ్రతికే సౌభాగ్యం కల్పించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ గారని వాహెద్ గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్ హరూన్, మొహమ్మద్ ఇక్బాల్, మహమ్మద్ సాబిర్ ఇంతియాజ్ అన్సారీ, ఉమర్ అంజు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందరరేగా ఆ మహానుభావునికి శ్రద్ధాంజలి

**- జనగాం సర్పంచ్ అభ్యర్థి అమనగంటి తిరుమలేశ్**

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్06,(నిజం చెపుతాం):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందరరేగా జనగాం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు జనగాం గ్రామ సర్పంచ్ అభ్యర్థి అమనగంటి తిరుమలేశ్.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం,హక్కుల పోరాటం,అభివ ృద్ధి,ప్రజల సంక్షేమంఇవి మాత్రమే నిజమైన నాయకత్వానికి ప్రమాణాలు అని చెప్పుకొచ్చారు.జనగాం గ్రామంలో కూడా అదే అంబేద్కర్ ఆశించిన విలువలతో నాయకుడిని ఎన్నుకునే సమయం వచ్చింది.కులం కాదు,డబ్బు కాదు,మన గ్రామం కోసం పనిచేసే నిజాయితీ నాయకుడు కావాలి అన్నారు.మన యువత,మహిళలు,పిల్లలుఅందరి హక్కులు కాపాడి,అభివ ృద్ధి కోసం కష్టపడే నాయకుడు కావాలి.ఈ అంబేద్కర్ వర్ధంతి సందరరేగామనమందరం ఒక నిర యం తీసుకుందాం.అభివ ృద్ధి కోసం ఓటు,సమానత్వం కోసం ఓటు,మన ఊరి భవిష్యత్తు కోసం ఓటు,అని తెలియజేశారు.



## ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- సర్పంచ్ అభ్యర్థి కదిలి లింగయ్య**



మునుగోడు డిసెంబర్ 06 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కదిలి లింగయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం, ప్రతి ఇంటి అవసరం కోసం, ప్రతి కుటుంబ భవిష్యత్తు కోసం, ముందుకు వచ్చాను అన్నారు. రాజకీయ స్వార్థం కోసం కాదని గ్రామ సేవ కోసం ఈ ఎన్నికల బారిలో దిగానని తెలిపారు. తన కొంత కాలంగా నేను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని అందుకు ఆశీర్వదించండి, అని తన కత్తెర గుర్తు పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళల, యువతకు ఉపాధి అవకాశాలు మౌలిక వసతులు పై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, మహిళలు, యువత పాల్గొని మద్దతు పలికారు...

## గెలుపు దిశగా సర్పంచ్ అభ్యర్థి కోడిమాల నర్మద యాదగిరి గౌడ్ ప్రచారం

**- భారీ జనంతో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి**





ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 6(నిజం చెపుతాం) కోరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోడిమాల నర్మద యాదగిరి ఇంటింటికి తిరిగి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.గెలిపిస్తే కోరటికల్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు మాజీ సర్పంచ్ కోల సత్తయ్య సెక్రటరీ శ్రీను మాజీ సర్పంచ్ పురుషోత్తం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి మధుసూదన్ లక్ష్మణ్ ఎల్ ఎస్ ఫౌండేషన్ పురుషోత్తం నరహరి కృష హరి రాంరెడ్డి ఇస్తారి యాదగిరి పాండు నాగరాజు మహేష్ మహిళా నాయకులు అలివేల లింగమ్మ మంజుల పద్మ శోభ భాగ్యమ్మ అలివేల పద్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ జనంతో పల్లెపహాడ్ సర్పంచ్ అభ్యర్థి స్రవంతి హరిబాబు ప్రచారం

**- స్రవంతి హరిబాబు గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య**



ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 6 (నిజం చెపుతాం) ఆత్మకూరు మండల సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు గ్రామంలో గడపగడపకు తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట ఇస్తూ గ్రామంలో ప్రతి సమస్యలకు ముందుండి తమ వంతు కృషి చేస్తానని అన్నారు ప్రచారం లో భాగంగా ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య పాల్గొని వారు మాట్లాడుతూ మాన గ్రామం స్రవంతి హరిబాబు తోనే సాధ్యం అవుతుంది గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారి గెలుపు కోసం కార్యకర్తలు నిరంతరం శ్రామిస్తున్నారు గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో

**- నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గణేష్ చేరిక**



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్06,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్,ఆధ్వర్యంలో నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సూరపల్లి గణేష్ నేత,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందరరేగా రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ నారాయణపురం గ్రామం అభివృద్ధి ధ్యేయంగా సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి గెలుపుకై సంపూర మద్దతు తెలుపుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,నారాయణపురం మండల అధ్యక్షులు కరెంటోత్ శ్రీను నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి,రాచకొండ రమేష్ బాబు,రాపర్తి సంతోష్ గౌడ్,తదితరులు,పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపిస్తే పోతిరెడ్డిపల్లి అభివృద్ధి చేస్తా

**- సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ**



ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 6(నిజం చెపుతాం) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోతిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ గడప గడపకు తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు.అనంతరం నాగుల సత్యనారాయణ మాట్లాడుతూ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కత్తెర గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించండి అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా రోడ్లు మౌలిక వసతులు పండుగలు లైబ్రరీ ఏర్పాటు పాఠశాలలో వసతులు యువత కు వాలీబాల్ క్రికెట్ కిట్లు వంటి యువతకు ప్రోత్సహం అందిస్తామని కత్తెర గుర్తు పై ఓటేసి గెలిపించే బాధ్యత మీది గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది అన్నారు.అలాగే పోటీచేసే వార్డు సభ్యులను కూడ గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

**- సర్పంచ్ అభ్యర్థి వట్టేపు శ్రీనివాస్**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 6 (నిజం చెపుతాం) ఆత్మకూరు మండలంలోని మోదుబాయి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వట్టేపు శ్రీనివాస్ ఇంటింటికి తిరిగి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.గెలిపిస్తే మోదుబాయిగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పలయ్య మాజీ సర్పంచ్ రాములు శ్రీరాములు కిష్టయ్య కృష మల్లేష్ చంద్రయ్య నవీన్ మల్లేష్ మల్లయ్య వేణు బంధయ్య నరేందర్ శ్రీకాంత్ సుధాకర్ సంజీవ నర్సింహా మహిళా నాయకులు మంజులత లత రవళి మంగమ్మ లలిత మౌనిక లక్ష్మి రామనర్సమ్మ బందమ్మా తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్లకు సాయి ఈశ్వర్ చారి ఆత్మ బలిదానం





**- యాదాద్రి భువనగిరి జిల్లా విశ్వబ్రాహ్మణుల నిరసన కార్యక్రమం**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:డిసెంబర్ 06(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని విశ్వబ్రాహ్మణులు,ఇతర అన్ని కుల సంఘంగాల నాయకులు కలసి నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి సాయి ఈశ్వరా చారి సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి,బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలుకై క్యూ న్యూస్ మల్లన్న కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ఆదుకోవాలని సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ తో భువనగిరి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఇటుకల దేవేందర్ చారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాసచారి, కోశాధికారి మునిగంటి సాయి కాంత్,ఆల్ ఇండియా సీసీ నెంబర్ శ్రీకాంతచారి,యాదాద్రి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలాచారి, తంగళ్లపల్లి గిరిధరచారి విశ్వకర్మ ఐక్య సంఘం దేవరకొండ నర్సింహా చారి,చోళ్లేటి గోవర్ధన చారి,విశ్వబ్రాహ్మణులతో పాటు అనేక కుల సంఘాల ముఖ్య నాయకులు పాల్గొని అమరవీళ్ల స్థూపం దగ్గర శ్రద్ధాంజలి ఘటించి సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## డాక్టర్.బిఆర్.అంబేద్కర్ గారి స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం...





**- భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం...**

**-కెవిపిఎస్,వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్ 06(నిజం చెపుతాం)డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని,భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష పిలుపునిచ్చారు.శనివారం రోజున కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి వారి 69వ వర్ధంతి సందరరేగా పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి,శ్రద్ధాంజలి తెలియజేయడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ...స్వాత్రంత్ర%శీ% వచ్చి 78 ఏండ్లు దాటినా నేటికీ రాజ్యంగా ఫలాలు దళిత, గిరిజనులకు,పేదలకు సరిగా అందడం లేదని అన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేసి రిజర్వేషన్ లేకుండా చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పించాలని డిమాండ్ చేసినారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.దేశంలో బిజెపి పాలనలో దళితులపైన దాడులు,హత్యలు,అత్యాచారాలు పెరిగి పోయాయాని ఆవేదనా వెలిబుచ్చారు. ఈ దాడులకు వ్యతిరేకంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో పోరాడాలని అన్నారు. నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సామాజిక న్యాయం కోసం, కుల అసమానతులకు వ్యతిరేకంగా పేదలకు,దళితులకు భూమి,పరిశ్రమలు జాతీయం చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు.నేటికీ దళితులు సెంటు భూమికి నోచుకోని కుటుంబాలు వేలాదిగా ఉన్నాయని అన్నారు.రానున్న కాలంలో భూమికోసం,కుల నిర్మూలన కోసం పోరాటాలకు మనమందరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఇంకా కార్యక్రమంలో కాసగళ్ళ చందు,పల్లెపాటి మాతయ్య,వినోద్,వెంకటేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ల నిర్వహణలో అవకతవకలు, అనుమానాలు?

**-టెండర్ల అన్నింటికీ ఒకే గడువు ఉండదా?**

**-ప్రొక్యూర్ మెంట్ టెండర్ ప్రకటన ఒక్కటే కానీ తేదీలు వేరు ఇదేమి చోద్యం**

యాదగిరిగుట్ట డిసెంబర్ 06(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో అధికారులు ప్రవర్తిస్తున్న తీరు విచిత్రంగా ఉంది.ఇటీవల సివిల్,ఎలక్ట్రికల్, విభాగానికి యాదగిరిగుట్ట దేవస్థానం వారిచే ఈ ప్రొక్యూర్ మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన విడుదల చేసింది. మొత్తం 23 రకాల విభాగాలకు ఆన్లైన్ దరఖాస్తులు దేవస్థానం ఆహ్వానించింది.బిడ్డు సమర్పించుటకు చివరి తేదీ డిసెంబర్ 1 అని,టెక్నికల్ బిడ్డు తెరచు సమయం 2వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు అని తాటికాయంత అక్షరాలతో నోటిఫికేషన్ విడుదల చేసింది.కానీ గడువు మించిపోయినప్పటికీ టెండర్ నిర్వహించక అధికారులు గడువును పొడిగిస్తూ వస్తున్నారు.ఔత్సాహితుల వ్యక్తిగత ప్రయోజనాలకు అధికారులు గడువును పొడిగిస్తున్నారని స్థానికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాక కొంతమంది కాంట్రాక్టర్లు అధికారులతో కుమ్మక్కై టెండర్లను నిర్వహించకుండా అడ్డుపడుతున్నారని పట్టణంలో గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి.అయితే ఎలక్ట్రికల్ విభాగానికి డిసెంబర్ 4 నాడు ముగిసిందని,సివిల్ విభాగానికి డిసెంబర్ 8 వరకు గడువు ఉందని సంబంధిత అధికారులే రెండు రకాలుగా మాట్లాడడం విడ్డూరంగా ఉంది. నిజానికి తేదీలు పెంచినట్లయితే ప్రోత్సాహితులకు అధికారులు సమాచారం ఇవ్వాల్సింది ఉండగా నేటికీ ఇవ్వకపోవడంపై అనుమానాలకు దారితీస్తున్నాయి.ఒకసారి టెండర్ ప్రకటన విడుదలయితే ఏది ఏమైనా చివరి తేదీ తప్పనిసరిగా పాటించాల్సిందే.కానీ అధికారులు తీరు అనుమానాలకు దారితీస్తున్నాయి.టెండరు ప్రకటన విడుదలపై,ముగింపు తేదీలపై సదరు అధికారి ఈఈ దయాకర్ రెడ్డిని వివరణ కోరగా నిబంధనల మేరకే పొడిగించామని,గతంలో కూడా పదిసార్లు తేదీలను పొడిగించడం జరిగిందని ఆయన అన్నారు.మరి అలాంటప్పుడు దేవస్థానం విడుదల చేసిన టెండర్ ప్రకటనకు విలువ లేదా?ఉంటే అధికారులు పాటించనవసరం లేదా? అనే అనుమానాలు అనేకంగా వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఈ ప్రొక్యూర్ మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన మరోసారి విడుదల చేసి భక్తులలో ఉన్న అనుమానాలను పోగొట్టవలసిన బాధ్యత అధికారుల పైన ఎంతైనా ఉంది.

## మీ భవిష్యత్తు కోసమే నా పోరాటం

**- అమనగంటి తిరుమలేశ్ జనగాం గ్రామ సర్పంచ్ అభ్యర్థి**



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్06,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం,జనగాం గ్రామ సర్పంచ్ బరిలో ఉన్న అమనగంటి తిరుమలేష్ ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ భావితరాల భవిష్యత్ కోసమే ఒక ఆశయఆశయంతో పనిచేస్తా అని,వారికీ విద్య వ్యవస్థని ప్రక్షాళన చేసి నాణ్యమైన విద్య అందించి వారికి ఉపాధి అవకాశాలు వొచ్చేలా కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తా అని అదేవిధంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కలిపించడమే కాకుండా వారు సొంతంగా ఉపాధి చేసుకునే విధంగా ప్రభుత్వం నుండి రుణాలు ఇప్పిస్తాను అని అదేవిధంగా అరేగూడెంలో సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజీ వాటర్ పోయేవిధంగా మురికి కాలువలు కట్టిస్తాను అని అరేగూడెం ప్రధానమైన సమస్య మంచి నీరు ఆదిలేకపోవడం ప్రజల పక్కన ఊరికి వెళ్లి తెచ్చుకోవడం జరుగుతుందని, అలాంటి సమస్య పునరావృతం కాకుండా అక్కడ మంచినీరు సౌకర్యం ఏర్పాటు చేసి వారి సమస్య తీర్చుతా అని ప్రచారంలో భాగంగా అరేగూడెం ప్రజలకు హామీలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ -మంత్రి వాసంశెట్టి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (ముమ్మిడివరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 6 నిజం చెపుతాం న్యూస్... సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం ఇచ్చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,అయన బోధనలు భారత ప్రజాస్వామ్యపు పునాదనీ విద్యా హక్కు, మహిళా సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయునికి దిశా నిర్దేశమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరాన్నీ పురస్కరించుకుని ముమ్మిడివరంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. అంబేద్కర్ చేసిన మహత్తర సేవలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, రాజ్యాంగ పరిరక్షణపై అంకితభావంతో పని చేయాల్సిన అవసరాన్ని ఈ సందరరేగా ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ బోధనలు భారత ప్రజా స్వామ్యపు పునాది. విద్యా హక్కు, మహిళా సాధికా రత, సామాజిక సమాన త్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడి జీవితానికి దిశా నిర్దేశమన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా, సమానత్వం కోసం పోరాడిన యుగ పురుషుడని కీర్తించారు. రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పీఠికలో సమాజంలో కుల వివక్షతను తొలగించి సామాజిక ప్రజాస్వామ్యం సాధించాలని, న్యాయం, స్వేఛ్ఛ, సమానత్వం, సోదర భావం ఆశయాలు కార్యాచరణలో పెట్టాలని పోరాటం చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి యువత సూార్తే ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చి ల్లి వివేకానంద, గుత్తుల సాయి, తాడి నరసింహారావు, చిల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కె. గంగవరం హైస్కూల్ లో కోలాహలంగా మెగా పేరెంట్ టీచర్స్ మీట్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 6..నిజం చెపుతాం న్యూస్... కె.గంగవరంలో శుక్రవారం పాఠశాలలో మెగా పేరెంట్%--%టీచర్స్ మీట్ జిల్లా సైన్స్ అధికారి, ప్రధానోపాధ్యాయుడు గిరజాల వెంకట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల భాగంగా ఏర్పాటు చేసిన చాయాచిత్ర ప్రదర్శన తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలను విశేషంగా ఆకట్టుకుంది. పాఠశాలలో నిర్వహించిన గణిత, విజ్ఞానశాస్త్ర మరియు కాటన్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ లో 350 పైగా ప్రదర్శనలు విద్యార్థులు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమానికి 300 మందికి పైగా తల్లిదండ్రులు హాజరై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాసర్పంచ్ కోటి వెంకట నరసమ్మ,పాఠశాల విద్యా కమిటీ చైర్‌పర్సన్ శివన్నారాయణ,వైస్ చైర్మన్ మణికంఠ,సహకార సంఘం ప్రెసిడెంట్ నేమాని సత్యనారాయణ, గ్రామ పెద్దలు అల్లూరి దొరబాబు, శివప్రసాద్, సుబ్బారావు, చిర్ర రాజకుమార్, రాజేష్ తో పాటు తామరపల్లి సర్పంచ్ కామాక్షి, మాజీ సర్పంచ్ ఆనందకుమార్ గ డిప్యూటీ ఎంపీడీవో హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తమ తమ తరగతి వారీగా ఒక సంవత్సరపు విద్యార్థుల పురోగతి నివేదికలను తల్లిదండ్రులకు సమగ్రంగా వివరించారు. అనంతరం హాజరైనవారందరూ కలిసి భోజనంలో పాల్గొన్నారు.ఈ సమగ్ర కార్యక్రమానికి ప్రధానాధ్యక్షులుగా వ్యవహరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జేబీఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..., ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల%--%తల్లిదండ్రుల అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

# రక్త దానం సామాజిక భాధ్యత- తొగరు మూర్తి




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. డిసెంబర్ 6 నిజం చెపుతాం న్యూస్...కులం మతం అనే తారతమ్యం లేకుండా ఒకే రంగులో ఉండి మనుషులు అంతా ఒక్క టేనని రక్తం చెబుతుందని,నువ్వు దానం చేసే కొద్దిపాటి రక్తం ఇంకొకరికి ప్రాణ దాన మవుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు తొగరు తెలిపారు.ఈరోజు రామచంద్రపురం పట్టణం ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు లో రామచంద్రపురం, కొమరపాలెం,హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సిబ్బంది 12 మంది రక్త దానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన తొగరుమూర్తి మాట్లాడుతూ ఇంతటి గొప్ప పుణ్య కార్యక్రమాన్ని చేస్తున్న బ్యాంకు సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని, బాధితుల బాధలు, ఇబ్బందులను చూసి స్పందించి రక్తదానం చేసి అందరికీ సూార్తేదాయకంగా నిలిచారని తెలిపారు.కీర్తి కోసం కానీ డబ్బు కోసం కానీ వీసమంతైన ఆశ లేని వ్యక్తికి మాత్రమే రక్తదానం సాధ్యమవుతుందని మూర్తి తెలిపారు.గత ఆదివారం ఆర్టోస్ ఫ్యాక్టరీ కార్మికులు పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కేతా రామలక్ష్మి,చప్పిడి సత్యవతి,నీల సుజాతలకు రక్తదానం చేసి ఆదుకున్నారని తెలిపారు.రామచంద్రపురం నియోజవర్గ యువతీ యువకులు వీరందరినీ సూార్తేగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని తొగరు మూర్తి పిలుపునిచ్చారు.అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు,షీల్డ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ గవర శ్రీనివాస్, అనిల్, గుత్తుల ధర్మ, పులిశెట్టి భాను,నాని ఏరియా హాస్పిటల్ చంటి పిల్లల డాక్టర్ చక్రధర్, టెక్నీషియన్స్ వాసు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ హ్యూమానిటీ క్లబ్ 61వ యూనిట్ చైర్మన్ గా రవితేజ కరెస్పాండంట్ నాగేశ్వరరావు




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 7..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా శనివార అల్లవరంలో గల రవితేజ విద్యాసంస్థల కరస్పాండెంట్ జె.వి.కె నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా మోడరన్ హ్యూమానిటీ క్లబ్ కి సంబంధించిన ప్రతిపాదనను నాగేశ్వరరావుకి జి. వి. రావు వివరించారు. హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు. తన ప్రతిపాదనకు నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. “ఆకలి లేని సమాజం” మన వంతు ప్రయత్నం అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమానికి మోడరన్ శ్రేయోభిలాషుల నుండి విశేష స్పందన వస్తుందని జి.వి.రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికి రావు ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు పందలపాక విద్యార్థులు




బిక్కవోలు డిసెంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్) తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాకలోని శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నలుగురు విద్యార్థులు69వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు ఎంపికై ప్రతిభ చూపుతున్నారు.69వ ఏపీ స్కూల్ గేమ్స్ పోటీలకు అనకాపల్లి జిల్లా పరవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి మ్యాచ్‌లకు వీరిని పంపించినట్లు పాఠశాల వ్యాయామదర్శకులు ద్వారంపూడి తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ అండర్17,అండర్19 విభాగాల్లోఎంపికైన విద్యార్థులు అండర్17 జి. తేజ సాయి శ్రీ,అండర్19 పి. గీతా రమ్యశ్రీ, బి.సత్య ప్రసన్న,జి. క్రాంతి పాల్గొంటున్నట్టు తెలిపారు.మార్షల్ ఆర్ట్స్ విభాగానికి చెందిన థాంగ్టా క్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించినట్లు యువరాజారెడ్డి వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో కూడా వీరు మెరిసి మండల,జిల్లా,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని గ్రామస్థులు, ఉపాధ్యాయులుఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరిరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు నాగబాబు, వీరభద్రరావు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# తుదిశ్వాస విడిచిన నాగిరెడ్డి నాగమణి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 6...నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు మాతృమూర్తి నాగిరెడ్డి నాగమణి డిసెంబర్ 5 న ( శుక్రవారం) రాత్రి పరమపదించారు.ఈమె ద్రాక్షారామ నాటక కళా పరిషత్ పూర్వపు అధ్యక్షుడు నాగిరెడ్డి సత్యనారాయణ సతీమణిగా అందరికీ సుపరిచితులు. ప్రతి ఒక్కరిని పేరుతో ఆత్మీయంగా పలకరించే నాగమణి ఇకా లేరనే వార్తతో హసన్ బాదలో విషాదం నెలకొంది.ఈ నేపథ్యంలో గురువారం ఉదయం హసన్ బాదలో నాగమణి అంత్యక్రియలు నిర్వహించారు.కార్యక్రమంలో దామిశెట్టి గంగాపురుషోత్తం,చింతపల్లి వీరభద్రరావు బిజెపి నాయకులు ఆకేటి శ్రీకృష్ణ ,వాడ్రేవు వెంకటరావు,పుల్లెల రామమూర్తి, వార్డు సభ్యులు,అధిక సంఖ్యలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియమకాన్ని పొడిగించి పోస్టులు పెంచాలి

**- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.**

**- మెగాగ్రాండ్ పేరెంట్స్ మీటింగ్స్ లో ఉపాధ్యాయుల అవసరతను గుర్తించండి...**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్.....**



కాకినాడ, డిసెంబర్ 6 (నిజం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియమకాన్ని గడువు పెంచి పోస్టులు పెంచాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శనివారం ఉదయం పత్రిక ప్రకటన చేశారు. ప్రసాద్ ఈ సందరరేగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియమకాన్ని అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన కాలంలో గుర్తించి పోస్టులో నియమించడం మంచి పరిణామం అని, ఒక్కొక్క మండలానికి ఒక్క పోస్టు సరిపోదని, పోస్టులు పెంచాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరాశ మిగలచ్చుకండి అని, మెగా గ్రాండ్ పేరెంట్స్ మీటింగ్స్ లో ఉపాధ్యాయుల అవసరతను గుర్తించి పోస్టులు పెంచాలని, డిసెంబర్ 5 తారీకు తో ముగిసిందని, గడువు పొడిగించాలని ఆయన అన్నారు. మున్సిపాలిటీలో, ప్రభుత్వ, జెడ్ పి పి, ఎంపీపీ, మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో ఐదు నెలల కాలానికి రాష్ట్రవ్యాప్తంగా 1146 అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియమకాన్ని ప్రభుత్వం అనుమతిస్తుందని, అందులో స్కూల్ అసిస్టెంట్లుగా 892 పోస్టులు, ఎస్జీటీలు 254 నవంబర్ 2025 నుండి 2026 వరకు ఐదు నెలల కాలంలో తాత్కాలికంగా నియమకాలు చేపట్టిందని, వారికి నెలకి స్కూల్ అసిస్టెంట్లకు 12,500, ఎస్ జి టి లకు 10000 రూపాయలు సమగ్ర శిక్ష నిధుల నుండి వారికి జీతాలు చెల్లించబడుతుందని ఆయన అన్నారు. 2025,2026 టెన్త్ క్లాస్ విద్యార్థులకు అకాడమిక్ ఇయర్ జరుగుతున్న ఇప్పటికీ పాఠాలు చెప్పడంలో కొన్ని సబ్జెక్టుల్లో ఉపాధ్యాయులు లేరని, నియమించిన పోస్టులలో ఒక్కొక్క మండలానికి ఒక పోస్టు సరిపోదని, గౌరవనీయులు కొణిదెల పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం ప్రాధాన్యత వహిస్తున్న ప్రాంతం పిఠాపురం మండలంలో ఒక హిందీ పోస్ట్ కు మాత్రమే నియమించారని, ఇంకా చాలామంది నిరుద్యోగులు ఉన్నారని, వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మండలాల్లో ఇంకా పోస్టులు పెంచాలని, జనవరిలో డీఎస్సీ ద్వారా నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఇన్ స్ట్రక్చర్ల నిమ్మకాన్ని తాత్కాలికంగా కాకుండా వారిని పర్మినెంట్గా తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ సూార్తితో ముందుకెళ్దాం

**- బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం...**

**- అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి..**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)కాకినాడ జిల్లా: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా శనివారం అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మరియు పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా మంత్రి నారా లోకేష్ కనుసన్నల్లో, నేడు రాష్ట్రంలో రెడ్ బుక్ అమలవుతోందని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.వాక్ స్వాతంత్ర్యాన్ని హరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తప్పక బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌బీ వైయస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృషా రెడ్డి, అనపర్తి గ్రామ సర్పంచ్ వారా కుమారి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఇమ్మంది విజయ కుమారి, పంచాయతీ 15వ వార్డు సభ్యులు తేతలి రామకృషా రెడ్డి(యాసిడ్ రాము), ఎస్సీ సెల్ నాయకులు కొమ్మరి అబ్రహం, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు తిరగటి శివ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు నందికోళ్ల రవి, ఎస్సీ సెల్ నాయకులు బత్తుల రవి, ఎంపీపీ కర్రి దాసు, ఎస్సీ సెల్ నాయకుల రవికుమార్, పంచాయతీ వార్డు సభ్యులు డేవిడ్ రాజ్, ఎంపీటీసీ సభ్యులు తుమ్మ సత్యనారాయణ రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు కొండేటి భీమేష్, ఎంపీటీసీ సభ్యులు బందారు శ్రీనివాస్, బీసీ సెల్ నాయకులు శంకర్ బాబి, బీసీ సెల్ నాయకులు కానూరి కృష , మండల నాయకులు సునీల్, రైతు విభాగం నాయకులు వీరయ్య కాపు, ఎస్సీ సెల్ నాయకులు సోమిరాజు, పార్టీ నాయకులు కర్రి గాంధీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు అంబేద్కర్



కాకినాడ, డిసెంబర్ 6 (నిజం ప్రతినిధి): స్థానిక రమణయ్యపేట అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉద్దేశిస్తూ రాజ్యాంగ నిర్మాత గానే కాకుండా సామాజిక విప్లవ సారథిగా పలు సంస్కరణలు ప్రవేశపెట్టిన అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిగింది .ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ దేశం లౌకికవాదాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుంది అంటే అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే కారణం అన్నారు. సామాజిక పరివర్తనుడు, గొప్ప సూార్తే ప్రదాత, గొప్ప రాజనీతిజ్ఞుడు, రాజకీయ వేత్త, న్యాయ శాస్త్ర కోవిదుడు అయిన అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఆయన బౌద్ధ మతాన్ని స్వీకరించారని తెలిపారు. 1956 డిసెంబర్ 6న కాలం చేశారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దశ,దిశా నిర్దేశం చేసిన గొప్ప మేధావి

# డా.బాబా సాహెబ్ అంబేద్కర్

**- దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తుంది- ఆయన రాసిన రాజ్యాంగమే...**

**- డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) కొత్తపేట: నవ భారత రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగ కోవిదులు, ప్రపంచంలో గొప్ప మేధావి, తత్వవేత్త, దేశానికి దిశ,దశా నిర్దేశం చేసిన మహానుభావులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా కొత్తపేట బస్టాండ్ సెంటర్ మరియు పంచాయతీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.డా.బాబా సాహెబ్ అందించిన రాజ్యాంగం, చూపించిన మార్గం అన్ని తరాలకు నిత్య అనుసరణీయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం మనదేశంలో పరిఢవిల్లుతుందంటే అందుకు డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణమన్నారు. ప్రపంచంలోనే అతి గొప్ప, చెక్కుచెదరని రాజ్యాంగాన్ని ఆయన మనదేశానికి అందించారని కీర్తించారు. భిన్న కులాలు, మతాలు, భాషలు ఉన్న ఈ దేశంలో ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేస్తున్నాయంటే అందుకు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే మార్గదర్శిగా నిలిచిందన్నారు. బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా 2047కి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా తీర్చిదిద్దాలని వికసిత భారత్ పేరుతో ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ ప్రయతిస్తున్నారని ఆయన అన్నారు. ప్రధాని క ృషితో ఆర్థికరంగంలో ప్రపంచంలోనే మూడో స్థానానికి భారత్ చేరిందన్నారు. దేశంలో గొప్ప రాష్ట్రంగా ఏపీ అభివ ృద్ధి చెందడం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ, ప్రజాస్వామ్య విలువలతో ముందడుగు వేస్తే మనం కన్న కలలన్నీ నిజం చేసుకోగలుతామని ఆయన తెలిపారు. రాజ్యాంగ విలువలతో పనిచేస్తే దేశం, రాష్ట్రం, గ్రామాలు, ప్రజలు అభివ ృద్ధి చెందుతారని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించకపోతే అరాచకం వస్తుందని,నియంత ృత్వం వస్తుందని, అరాచకం ప్రబలుతుందని అన్నారు. ఏ ప్రభుత్వమైతే రాజ్యాంగాన్ని మీరి నియంత ృత్వంతో ప్రవర్తిస్తుందో వారిని గద్దె దింపే అవకాశం అంబేద్కర్ అందించారని, రాజ్యాంగ విలువలను పాటించే ప్రభుత్వాలకు ప్రజలు అండగా నిలవాలన్నారు. తనను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన దళిత ఐక్యవేదిక మొదలైన సంఘాలకు ఆయన క ృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా పోరాడడమే అంబేద్కర్ కి నిజమైన నివాళి

**- ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు...**




నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)కాకినాడ జిల్లా :డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, ఏఐఎఫ్ టు యు, ప్రగతి శీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెదపూడి మండలం, శహపురం గ్రామం, ఎస్సి పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజాబాబు, ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మడికి సత్యం, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ)విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి లు కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వల్లూరి రాజబాబు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనం అస్పృశ్యత, అణిచివేత, కుల వివక్షత, శ్రమ దోపిడి వంటి రుగ్మతలను రూపుమాపడానికి తన జీవితం సర్వస్వం ప్రజలకు అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. పీడిత ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కాంక్షించి రాజ్యాంగాన్ని రూపొందించడంలో కృషి చేశారన్నారు. నేడు పాలకవర్గాలు రాజ్యాంగం హక్కులను ఉల్లంఘిస్తూ ప్రశ్నించే శక్తులపై, అభ్యుదయ వాదులపై ,ప్రజా కళాకారులపై విద్యార్థిలపై, ప్రజాస్వామిక వాదుల పై అక్రమ అరెస్టులు నిర్బంధాలు జైలు తో అణచివేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి దళిత ఆదివాసి మహిళలపై, మైనార్టీలు పై దాడులు పెరిగిపోయాయి అన్నారు. ఈ దేశంలో న్యాయాన్ని కాపాడవలసిన అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సి.జె.ఐ గవాయి పై దాడి జరిగిందంటే సామాన్యుల పరిస్థితి ఏంటి..?అని ప్రశ్నించారు. అంబేద్కర్ పోరాడి సాధించిన రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా, జీవించే హక్కు, బావ ప్రకటన స్వేచ్ఛ హక్కు, ప్రశ్నించే హక్కులను కాపాడుకోవడానికి ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. అలా పోరాడటమే అంబేద్కర్ కి మనమిచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. మడికి సత్యం మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను అమలుపరుస్తున్నారని, పని గంటలను పెంచుతూ కార్మికులపై భారం పెంచుతున్నారన్నారు. దుర్గాదేవి మాట్లాడుతూ మహిళలపై హత్యలు హత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్నారు. అంబేద్కర్ మహాశయుడు మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. హక్కులు కాపాడుకోవడం కోసం అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ కాకినాడ డివిజన్ కమిటీ నాయకులు అప్పలస్వామి, వల్లూరి సత్తిబాబు గ్రామ కమిటీ నాయకులు వీర్రాజు, బాబుజి , శీలం దొరబాబు, మహిళా సంఘం నాయకులు ఎన్. లక్ష్మి, వల్లూరి జయలక్ష్మి, ఎమ్. లక్ష్మి, సింహాచలం, సత్యవేణి, పి లక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దంత వ్యైద్యుల చే ఘనంగా మహా పరినిర్వాణ్ దివస్' వేడుకలు

కాకినాడ, డిసెంబర్ 6 (నిజం ప్రతినిధి): స్థానిక రంగరాయ వైద్య కళాశాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాకినాడ దంత వ్యైద్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా అద్దాల మాట్లాడుతూ 'భారత రాజ్యాంగ నిర్మాత మరియు గొప్ప సంఘ సంస్కర్త డా. భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ వర్ధంతిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న 'మహా పరినిర్వాణ్ దివస్'గా జరుపుకుంటారని డిసెంబర్ 6, 1956 న డా. బీ.ఆర్. అంబేద్కర్ ఢిల్లీలో కన్నుమూశారనిఅంబేద్కర్ భారత సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం చివరి వరకు పోరాడారని ఆయన సేవలను, ఆశయాలను స్మరించుకోవడానికి పాటిస్తారని అన్నారు.'మహా పరినిర్వాణ్' అనే పదం బౌద్ధ మతానికి సంబంధించిందని బౌద్ధ ధర్మం ప్రకారం, 'నిర్వాణం' అంటే మోక్షం లేదా విముక్తి అని 'మహా పరినిర్వాణం' అంటే గొప్ప మోక్షం లేదా మరణం తర్వాత పొందే అత్యున్నత విముక్తి అని తెలిపారు.డాక్టర్ స్వరుప్ మాట్లాడుతూ"డా. అంబేద్కర్ గారు 1956, అక్టోబర్ 14న బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని, కాబట్టి వారి వర్ధంతిని బౌద్ధ సంప్రదాయంలో 'మహా పరినిర్వాణ్ దివస్'గా పిలుస్తారని,. భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన అపారమైన కృషిని మరియు దేశానికి అందించిన గొప్ప సేవలను గుర్తుచేస్తుందని సమాజంలో అసమానతలను రూపుమాపడానికి, ప్రతి పౌరుడికి సమాన హక్కులు




కల్పించడానికి ఆయన చేసిన కృషిని కొనసాగించాలనే స్ఫూర్తిని అందిస్తుందని అన్నారు

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**- అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి**

బిక్కవోలు డిసెంబర్ 6(నిజం చెపుతాం న్యూస్)బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని ఎస్సీ పేటలో,ఎంఆర్పీఎస్ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త, మహనీయుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న సొసైటీ చైర్మన్ మాజీ ఎంపిటిసి నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి అంబేద్కర్ స్ఫూర్తిదాయక జీవితాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ దళిత%-%బహుజన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ సేవలు అపారం.భారత రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు,సమాన అవకాశాలు కల్పించిన మహోన్నతుడు ఆయనే. ఆయన చూపిన దారిలోనే సమాజం ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్డీఏ నాయకులు,నీటీ సంఘం అధ్యక్షులు దత్తుడు సుబ్బారెడ్డి,గ్రామ సర్పంచ్ బుంగ రామారావు,తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లిడి సుబ్బారెడ్డి,బీసీ నాయకులు ఎస్ అయ్యప్ప,కొర్నాల సూరిబాబు,మద్దా సురేష్,సత్తి బాపిరెడ్డి,డోకుబుర్ర యోసేబు,నేదూరి చిన్న, అయినవిల్లి శేఖర్ బాబు,చాపల సతీష్ కుమార్,డోకుబుర్ర సుబ్బారావు, నేదూరి అబ్బులు,ఉండ్రాసపు సుబ్బారావు, డోకుబుర్ర పండు, పెనుమిచ్చి రాజారత్నం,పలివెల యోహాను,పిల్లి రాజశేఖర్,ఉండ్రాసపు రవి,డోకుబుర్ర ప్రవీణ్,డోకుబుర్ర రవి, ఉండ్రాసపు గంగరాజు,బుంగ వెంకటేష్, కిరాల వరప్రసాద్,పెద్దడా అభీతో పాటు దళిత నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సినిమాలకోసం లుక్ మార్చే ఎమ్మెల్యే పిఠాపురం అధికారులతీరుపై లుక్కేయండి ఎమ్మెల్యే సార్

**- మీడియా ద్వారా ఎమ్మెల్యేకి బాధ్యతలుగుర్తిచేసిన సిపిఐ నాయకులు సాకా, రామకృష్ణ**



పిఠాపురం( నిజంరిపోర్టర్)డిసెంబర్ 6కాకినాడ జిల్లా పిఠాపురం,,, ఎన్నికలు జరిగి ఎన్నికల్లో గెలిచి సుమారుగా రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ నియోజకవర్గం అభివృద్ధి వైపు దృష్టి పెట్టాలేదని సినిమాలు గురించి లుక్స్ మార్చే నట్టు ఓటువేసిన నియోజకవర్గం ప్రజా సమస్యలు మీద లుక్కేయ్యాలని సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ శుక్రవారం ,పురపాలక సంఘం , రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతీరుపైన రైతులు సమస్యలు పై ఎమ్మెల్యేలకి లేకరాసినట్లుగా పత్రీక ప్రకట ద్వారా పేర్కొన్నారు సామాన్యుల సమస్యలు అధికారులు దగ్గర పరిష్కారం ఉండంలేదని న్యాయవాదులు దగ్గర వాదన ఉ ఒడడంలేదని కొర్టులో న్యాయమూర్తులుద్వారా బాధితులకు న్యాయం జరగడంలేదన్నారు ఓటు వేసిన ఎమ్మెల్యే కనబడడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు డబ్బుఉన్నావాడికే అన్ని డిపార్మెంట్ లో పనులు జరుగుతున్నాయిగాని పేద అమాకప్రజలకు ఏ డిపార్మెంట్ సహకరించడం లేదన్నారు రీ సర్వే పేరుతో పేద మధ్య తరగతులభూములు గోల్ మాల్ చేస్తున్నారని మున్సిపాలిటీ అధికారులు అవినీతి పై విజిలెన్స్ దాడులు నిర్వర్తిస్తున్నా అధికారులు తీరుమారడంలేదని 2024సంవత్సరంలో ఏడుపోస్టు లంచాలు తీసుకుని పేరు మార్పులు చేసి బాధితులకు అన్యాయం చేసారని సియం సచివాలయం తానుచేసిన ఫిర్యాదు కి ఎంక్వైరీ తో అగిందని ఇప్పటి వరకు ఎంక్వైరీ రిపోర్ట్ పంపలేదని ఆయన అన్నారు పార్టీ కలర్ ఒకటే మారుతున్నాయిగాని బూర్జువా పార్టీ నాయకులు కలిసిమెలిసి కబ్జా లకు పాల్పడుతున్నారని ఎద్దేవా వేశారు , పాడా కార్యాలయంలో అని వారంవారము ఏర్పాట్టుచేసే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా కూడా సమస్యలు పరిష్కారం కావడం లేదని చిత్తశుద్ధి లేని అధికారులతో ఏ వేదిక పెట్టినా ప్రజలకు న్యాయం జరగదన్నారుడిప్యూటీ సి,యం గారు సినిమాలు మీద ఇంట్రెస్ట్ నియోజకవర్గం ప్రజలమీద పెడితేబాగుంటుందన్నారు

# డా.బీఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**



కాకినాడ, డిసెంబర్ 6 (నిజం ప్రతినిధి):యావత్ భారతదేశానికి బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన దృఢమైన రాజ్యంగం, ఆయన దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ేప ర్కొన్నా ర ు . శ ని వా ర ం డా.బీఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ఇంద్రపాలెం సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతిబీ సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జన, దళిత, బహుజన, ప్రజాసంఘాలు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విశ్రాంతి డీఎంఈ వీసీ డాక్టర్ బాబ్జి ఏర్పాటు చేసిన జై భీమ్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో కీబోర్డ్ ప్లేయర్ సుందరపల్లి ఫణి కుమార్, యడ్ల కుటుంబరావు, పి.విరబాబు, ప్రసాదరావు, బృందం అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన గీతాలాపన ఆలరించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి ఉత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దక్కుతుందన్నారు. ఆయన చదువుకోవడానికి ఏమాత్రం అవకాశం లేని పరిస్థితుల నుంచి అత్యున్నత స్థాయికి చేరుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. స్వాతంత్ర అనంతరం దేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా దేశానికి విశేషమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి అహర్నిశలు పాటుపడిన అంబేద్కర్ జీవిత విధానం, అందించిన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని, ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వెంకటరావు, దళిత, బహుజన, ప్రజాసంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకే కృషి చేద్దాం

**- కుల,మతాలకు అతీతంగా సమానత్వం కై పోరాడుదాం**



కాకినాడ,డిసెంబర్ 6 (నిజం ప్రతినిధి):కాకినాడలో ఎస్. అచ్చుతాపురం లో 47, 48 వార్డులలో జై భీమ్ యువజన సంఘం, అంబేద్కర్ యువజన సంఘంల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఆవిష్కరణలు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తేదీన మధ్యప్రదేశ్లో మౌ అనే గ్రామంలో రాంజీ సెక్పాల్ బీమా భాయ్ అనే దంపతులకు 14వ సంతనంగా అంబేద్కర్ జన్మించారని, 1856లో డిసెంబర్ 6వ తేదీన తుది శ్వాస విడిచారని ఆయన అన్నారు. అంబేద్కర్ కీర్తిని తగ్గించి చూపించడానికి దేశాన్ని పాలిస్తున్న అగ్రవర్ణ నాయకులు చేయాల్సిందంతా చేస్తున్నారని, అంబేద్కర్ ఎన్నో కష్టాలు, కన్నీళ్లు పడి భారత రాజ్యాంగ గ్రంధాన్ని రాసి భారతదేశానికి ఒక దిక్సూచిగాచూపించారని, అంబేద్కర్ అంటే సాంఘిక సంక్షేమ హాస్టల్ ,స్కాలర్షిప్లు ఎన్నెన్నో పథకాలకు సృష్టికర్త ఆయనే అని, ఆయన ఆశయ సాధనకే కృషి చేయాలిఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేస్తామన్న గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల భూమిని, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమిని మంజూరు చేసి ఐదు లక్షల రూపాయల లోన్లు తక్షణమే మంజూరు చేయాలని ఆయన అన్నారు.జరగబోయే పంచాయతీ,కార్పొరేషన్ ఎన్నికల్లో అంబేద్కర్ వారసులు నెగ్గెందుకు ఇప్పటినుంచి సన్నదిద్దాం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కోణాల కృష్ణ, లాయర్ ముఖేష్, జై భీమ్ యువజన సంఘ సభ్యులు టీ అన్నవరం,చిన్ని, శ్రీను, కృష్ణ,బెన్ను, కప్పల రాజు, రాచపల్లి ప్రసాద్, నాగు, దుర్గా, టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.